# బలగం TV
BALAGAM
నిజమే మా బలం..ప్రజలే మా బలగం
BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com
హైదరాబాద్ శుక్రవారం, 21 ఆగస్టు-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


రాజీవ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నివాళి



మిగతా 3లో..

సమస్యల పరిష్కారమే అసలైన సమాఖ్యవాదం




మిగతా 4లో..

# వికసిత్ భారత్ నిర్మాణంలో దక్షిణాది కీలకం






- ఆర్థిక శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉంది
- దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకరాం ముఖ్యం
- సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో సిఎం చంద్రబాబు



చెన్నై,ఆగస్ట్20 : వికసిత్ భారత్ నిర్మాణంలో దక్షిణాది ప్రాంతం కీలక ఆర్థిక శక్తిగా ఎదగాలనీ ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. కేంద్ర – రాష్ట్రాల మధ్య విశ్వాసం, పరస్పర సహకారంతో సమస్యల పరిష్కారం జరగాలని ఏపీ సీఎం సూచించారు. గురువారం తమిళనాడులోని మహాబలిపురంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఏపీ సహా దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి గురించి ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకారమే లక్ష్యమని తెలిపారు. దేశ జీడీపీలో దక్షిణాది రాష్ట్రాల వాటా సుమారు 31 శాతం ఉందని ఆయన గుర్తు చేశారు. 2047 నాటికి దక్షిణాది ఆర్థిక వ్యవస్థ 10 ట్రిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. విభజన చట్టంలోని షెడ్యూల్ 9,10 సంస్థలు.. 12 ఏళ్లుగా ఇంకా విభజనకు నోచుకోలేదన్నారు. విభజన సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. పోలవరం, సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి ప్రాజెక్టులు కేంద్ర సహకారంతో సాకారం అవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఏపీ, కర్ణాటక, తమిళనాడును అనుసంధానించేలా బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను ఆయన ప్రతిపాదించారు. కుప్పం మీదుగా బు÷–లలెట్ ట్రైన్ నడపాలని పేర్కొన్నారు. రాజధాని అమరావతి – బెంగళూరు – చెన్నై నగరాలను అనుసంధానించేలా ఈ రవాణా వ్యవస్థ ఉండాలని స్పష్టం చేశారు. అలాగే దక్షిణాది రాష్ట్రాల్లో ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్, డ్రై పోర్టులు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను సీఎం చంద్రబాబు వివరించారు. దక్షిణాది విద్యుత్ గ్రిడ్‌ను జాతీయ గ్రిడ్‌తో అనుసంధానిం చాలనీ చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల యూనివర్సిటీలు, స్కిల్లింగ్ సంస్థలతో ఉమ్మడి కన్సార్టియం ఏర్పాటు చేయాలని తెలిపారు. విపత్తుల సమయంలో రాష్ట్రాలు పరస్పరం సహకరించుకునేలా మ్యూచువల్ ఎయిడ్ ఫోర్స్ ఏర్పాటును ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. తిరుపతి నుంచి కాశీ, అయోధ్య, చార్ ధామ్ వరకు ఉమ్మడి ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. రాజధాని అమరావతికి మిగతా 3లో..

# కమిషన్‌ల కోసమే 22ఏ జాబితా




- 30శాతం కమిషన్ల వసూళ్లపై జవాబివ్వాలి
- మాజీమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ విమర్శలు

హైదరాబాద్, ఆగస్టు 20: కమిషన్‌ల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం 22 ఏ తీసుకొచ్చిందని బిఆర్ఎస్ నేత, మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజల ఇండ్లు, ప్రయివేట్ భూములను 22 ఏ లో చేర్చే అధికారం మీకు ఎవరు ఇచ్చారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 22 ఏ ను అడ్డం పెట్టుకొని భూముల యజమానులను భయపెట్టి 30 నుండి శాతం కమిషన్లను వసూలు చేసిన మాట వాస్తవం కాదా? అని నిలదీశారు. గురువారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వం తప్పిదాలు చేసి అధికారులపై నెపం పెట్టి ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తుందని విమర్శించారు. కరోనా సమయంలో సరిపడా ఆక్సిజన్, బెడ్ లు లేక ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్ అవసరాల కోసం ముందు చూపుతో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం సనత్ నగర్, అల్వాల్, మిగతా 3లో..

# తెలంగాణలో 22ఎ సెక్షన్ దుర్వినియోగం

- రాహుల్ గాంధీకి హరీష్ రావు లేఖ

హైదరాబాద్, ఆగస్టు 20: తెలంగాణలో 22ఎ నిషేధిత జాబితా భూముల సెక్షన్ దుర్విని యోగంపై రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ సహా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో ఊఓఆం అనుమతులున్న వేలాది ప్రైవేటు ఆస్తు లను 22ం జాబితాలో పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖలో 30 శాతం వసూళ్ల దందా సాగుతు ంది. నిషేధిత జాబితా నుంచి ఆస్తులు తొలగిం చుకోవడానికి దళారులు 30? కమిషన్లు డిమాండ్ చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు వస్తు న్నాయి. 22ంపై తీవ్ర ఆరోపణలు ఎదుర్కొం టున్న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. దీనిపై వెంటనే స్వతంత్ర విచారణకు రేవంత్ ప్రభుత్వం ఆదేశించాలి. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు అని లేఖలో పేర్కొన్నారు.

# ఎర్రబెల్లి కాలువ బాటతో ఉద్రిక్తత



- అడ్డుకుని దేవరుప్పలకు తరలించిన పోలీసులు

జనగామ,ఆగస్ట్20 : మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాలువ బాట కార్యక్రమంతో జనగామ జిల్లాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లాలోని దేవరు ప్పుల, కొడకండ్ల మండలకు సాగు నీరు విడుదల చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేపట్టిన కా లువ బాటను సింగరాజుపల్లి గ్రామంలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీ సులు తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ కార్య కర్తల ధర్నా చేపట్టారు. తీవ్ర ఉద్రిక్తత నడుమ ధర్నా చేస్తు న్న ఎర్రబెల్లిని అరెస్ట్ చేసి దేవరు ప్పుల పోలీస్ స్టేషన్ కి తర లించారు. శాంతియుతం గా నిరసన చ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవడం సిగ్గు చేటని బీఆర్ఎస్ నాయకులు మండి పడ్డారు. కాంగ్రెస్ పాలనలో సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్నా పాలకులు మిగతా 3లో..

# రైలు భూ భద్రత కోసమే భూ భారతి

- గతంలో బోగస్ పాస్ పుస్తకాలతో రైతుభరోసా స్వాహా
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



మిగతా 3లో..

# పాలిటెక్నిక్‌ల విలీనంపై అపోహాలు తగవు

- నైపుణ్య శిక్షణ అందించాలన్నదే ప్రభుత్వ ఆలోచన
- మంత్రి వివేవక్ వెంకటస్వామి




మిగతా 3లో..

# ధాన్యం బకాయిల ఎగవేత



రైలుమిల్లర్లపై చర్యలకు రంగం సిద్ధం

ఇడికి నివేదిక అందచేసిన తెలంగాణ ప్రభుత్వం

# ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి

అడ్మిన్ శ్రీనివాసరెడ్డి నివాసంలో సోదాలు




హైదరాబాద్,ఆగస్ట్20 : ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి చిక్కారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీపట్నం ఆర్డీవో కార్యాలయంలో అడ్మిన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో ఉదయం నుంచి ఏసీబీ సోదాలు కొనసాగాయి. హస్తినాపురం డివిజన్ పరిధిలో ని సంతో షిమాత కాలనీలో ఉన్న శ్రీనివాస్ రెడ్డి నివాసంతో పాటు 15 చోట్ల ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఆదాయానికి మించి ఆస్తు లు కలిగి ఉన్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ డీఎస్పీ ఆనంద్ ఆధ్వర్యంలో కేసు నమో దు చేసి దర్యాప్తు చేపట్టారు.ఆస్తులు, పత్రాలు ఇతర కీలక ఆధా రాలపై ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు. శ్రీనివాస్‌రెడ్డి గతంలో మహేశ్వరం తహశీల్దార్‌గా పనిచేశారు.

# శ్రీనివాసరెడ్డి అక్రమాస్తులు వందకోట్లు

అరెస్ట్ చేసిన ఎసిబి అధికారులు



హైదరాబాద్, ఆగస్టు 20: అక్రమాస్తుల కేసులో ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డిని రంగారెడ్డి ఏసీబీ అధికారులు గురువారం అరెస్ట్ చేశారు. అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మరికాసేపట్లో శ్రీనివాస్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరుస్తామని అన్నా రు. ఈ సందర్భంగా అతడి ఆస్తుల కు సంబంధించిన ప్రెస్ నోట్‌ను ఏసీబీ అధికారులు విడుదల చేశారు. శ్రీనివాస్‌రెడ్డి నివాసం, కార్యాలయం తో పాటు మరో ఐదు ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు జరిపిందని వివరిం చారు. ఈ సోదాల్లో భారీగా ఆస్తులు, నగదు, బంగారం, బ్యాంక్ బ్యాలెన్స్ గుర్తించినట్లు తెలిపింది. కర్మన్‌ఘాట్ లో రెండు రెసిడెన్షియల్ ఎలాట్లు.. వీటి విలువ రూ. 2.63 కోట్లు ఉంటుందని పేర్కొంది. అలాగే కర్మన్‌ఘాట్‌లో ఉ?3 పెంట్‌హౌస్.. దీని విలువ రూ. 1.61 కోట్లు ఉంటుందని చెప్పింది. యాచారం మండలం నల్లవెల్లి గ్రామంలో 10 ఎకరాల వ్యవసాయ భూమితోపాటు వివిధ ప్రాంతాల్లో 8 ఓపెన్ ఎలాట్లు ఉన్నట్లు గుర్తించామని వివరించింది. నరేంద్ర బార్ అండ్ రెస్టారెంట్‌లో రూ. 86 లక్షల పెట్టుబడి పెట్టినట్లు ఈ సోదాల్లో గుర్తించామని పేర్కొంది. ఈ సోదాల్లో రూ. 4 లక్షల నగదు, బ్యాంక్‌లో రూ. 8.60 లక్షల బ్యాలెన్స్ ఉందని స్పష్టం చేసింది.క 680 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపింది. నాలుగు ఫోర్ వీలర్లు, మూడు టూ వీలర్లు.. మొత్తం 7 వాహనాలు ఉన్నాయని వెల్లడించింది. ఈ వాహనాల విలువ సుమారు రూ. 59 లక్షలు ఉంటుందని పేర్కొంది. ఇంట్లో రూ. 11 లక్షల విలువైన వస్తువులు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు మిగతా 3లో..

# లద్దాఖ్‌లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు

కేంద్రం నిర్ణయించిందన్న అమిత్ షా

న్యూఢిల్లీ,ఆగస్ట్20 : కేంద్రపాలిత ప్రాంతమైన లద్దాఖ్‌లో హైకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేసేందుకు కేంద్రం నిర్ణయించింది. జమ్ముకశ్మీర్ హైకోర్టు బెంచ్‌ను లద్దాఖ్‌లో ఏర్పాటు చేసేందుకు ప్రధాని మోదీ సారథ్యంలోని కేంద్ర కేబినెట్ నిర్ణయించిందని హోం మంత్రి అమిత్ షా గురువారం తెలిపారు. బెంచ్ ఏర్పా టుతో లద్దాఖ్ ప్రజలకు న్యాయం మరింత చేరువవుతుందని చెప్పారు. ప్రస్తుతం జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్ర పాలిక ప్రాంతాలకు ఒకే హైకోర్టు ఉన్న విషయం తెలిసిందే. కేంద్రం 2019లో జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని విభజించి రెండు కేంద్ర పాలిత ప్రాంతాలను ఏర్పాటు చేసింద. ఇదిలా ఉంటే, కేంద్రం బుధ వారం రూ. 9,450 కోట్ల విలువైన నాలుగు రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఖరగ్‌పూర్–భద్రక్ మధ్య, భద్రక్– హరిదాస్‌పూర్ మధ్య అదనపు రైల్వే లైన్ ఏర్పాటు చేయడంతో పాటు ఏపీ–తమిళనాడు, కటక్, పారాదీప్ మధ్య అదనపు లైన్‌ను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది. 2030–31 కల్లా వీటి నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# సిక్కు వ్యతిరేక అల్లర్ల నిందితుడు



## జైలులోనే సజ్జన్ కుమార్ మృతి

న్యూఢిల్లీ,ఆగస్ట్20 : మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్యానంతరం జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్న కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్ (80) కన్నుమూశారు. ఢిల్లీలోని తీహార్ జైల్‌లో ఉన్న ఆయనను గురువారం సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ఆయన మరణించినట్టు వైద్యులు తెలిపారు. సజ్జన్ మృతికి గల కారణాలు ఆసుపత్రి వర్గాలు ఇంకా వెల్లడించాల్సి ఉంది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 1984లో సిక్కు మతస్తులైన తన బాడీ గార్డుల చేతిలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఆ తరువాత ఢిల్లీ సహా ఉత్తరాదిన పలు ప్రాంతాల్లో సిక్కులపై భారీ స్థాయిలో మూక దాడులు జరిగాయి. ఇందుకు సంబంధించి కొన్ని కేసుల్లో సజ్జన్ కుమార్ దోషిగా తేలారు. ఈ దాడుల్లో సిక్కుల వ్యాపారాలు, నివాససముదా యాలపై దాడులు జరిగాయి. అనేక మంది కన్ను మూశారు. అధికారిక గణాంకాల ప్రకారం, నాటి దాడుల్లో 3 వేల పైచిలుకు మంది కన్నుమూశారు. పలామ్ కాలనీ ఏరియాలో జరిగిన ఐదుగురి హత్య ఉదంతంలో ఢిల్లీ హైకోర్టు సజ్జన్ కుమార్‌ను 2018లో దోషిగా తేల్చింది. యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఆ తరువాత ఢిల్లీ సారస్వత్ నగర్‌లో ఇద్దరు సిక్కుల హత్య కేసులో ఢిల్లీ హైకోర్టు 2025లో యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. అయితే, ఢిల్లీలోని జనక్‌పురి, వికాస్‌పురి ప్రాంతాల్లో జరిగిన హింసాత్మక ఘటనల కేసులో మాత్రం సజ్జన్ పాత్రను నిరూపించే ఆధారాలు లేకపోవడంతో కోర్టులో విముక్తి లభించింది. జాట్ వర్గం కీలక నేత సజ్జన్ కుమార్ 1980 ల్లో ఢిల్లీ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. 1977లో స్థానిక కౌన్సిలర్‌గా కెరీర్ ప్రారంభించిన ఆయనఆ తరువాత ఔటర్ ఢిల్లీ నియోజకర్గం నుంచి మూడు సార్లు ఎంపీగా గెలిచారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

జోగులాంబ గద్వాల,ఆగస్ట్20 : విహారంలో విషాదం చోటు చేసుకుంది. జోగులాంబ గద్వాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సందర్శనకు వచ్చి రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు గాయపడ్డారు. ధరూర్ మండల జూరాల ప్రాజెక్టు రోడ్డుపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు గాయపడారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గానికి చెందిన శివకుమార్(మల్లేపల్లి), గణెలిష్(పీర్లగుట్ట), శ్రీకాంత్ (పెద్దాయపల్లి) ముగ్గురు కలిసి బైక్ పై జూరాల ప్రాజెక్టు సందర్శనకు వచ్చారు. బైక్ పై గద్వాల వైపు వెళ్తున క్రమంలో డ్యాం రోడ్డుపై ఉన్న స్పీడ్ బ్రేక్ వద్ద బైక్ అదుపు తప్పి పక్కనే ఉన్న డివైడర్ కు ఢీకొట్టింది. ప్రమాదంలో ముగ్గురు కిందపడ్డారు. గణెలిష్ , శివకుమార్ లకు తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన వారిని గద్వాల జిల్లా దవాఖానకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని మహబూబ్ నగర్ జిల్లా హాస్పిటల్‌కు తరలించారు.

# అర్ధరాత్రి బావిలోకి దూసుకెళ్లిన కారు

## ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి

సిద్దిపేట,ఆగస్ట్20 : సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. కారు అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈవిషాదకర సంఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం అప్పనపల్లి శివారులో అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. దుబ్బాక మండలంలోని బలవంతాపూర్ గ్రామానికి చెందిన దండుగుల రాజు (30), అతని భార్య భాగ్య (25), కుమారుడు నిహాన్ష్ (4), కుమార్తె శాన్విక (2)తో కలిసి సిద్దిపేట నుంచి తమ స్వగ్రామానికి కారులో వస్తుండగా బుధవారం అర్ధ రాత్రి సమయంలో అదుపుతప్పి బావిలో పడిపోయారు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది జేసీబీ సహాయంతో బావిలో నుంచి కారును, నలుగురి మృతదేహాలను వెలికితీశారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం దుబ్బాక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం చెందడంతో బలవంతాపూర్, అప్పనపల్లి గ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# యూరియా యాప్ నిషేధించాలి

## ఎడవల్లిలో రైతుల రాస్తారోకో

నిజామాబాద్,ఆగస్ట్20 : యూరియా యాప్ రద్దు చేయాలని నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని షాటాపూర్ గేటు వద్ద బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై మండల బీఆర్ఎస్ శ్రేణులు గురువారం రాస్తారోకో నిర్వహించారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ యూరియా యాప్ కారణంగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఒక ఎకరానికి రెండు యూరియా బస్తాలు సరిపోవని, కనీసం నాలుగు బస్తాలు అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు సకాలంలో యూరియా, ఎరువులు అందించడంతో పాటు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నాతో ప్రధాన రహదారిపై అరగంట పాటు రాక పోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో రైతులు నాయకులు మాజీ ఎంపీపీ శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్ నాయకులు ఉండి నాగేందర్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు

# లే ఔట్‌లోకి అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యం

## ఫిర్యాదు కేసులో విచారణకు భూమన హాజరు

తిరుపతి,ఆగస్ట్20 : తిరుపతి మాజీ ఎమ్మెల్యే, వైకాపా నేత భూమన కరుణాకరరెడ్డి తిరుచానూరు పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. తిరుపతికి చెందిన వెంకటేశ్వర ప్రసాద్ ఫిర్యాదు ఆధారంగా ఈనెల 12న పోలీసులు కేసు నమోదు చేశారు. కరుణాకరరెడ్డితో పాటు ఆయన కుమారుడు అభినయ్ రెడ్డి.. వ్యక్తిగత న్యాయవాదితో కలిసి విచారణకు వచ్చారు. చంద్రగిరి డీఎస్పీ ప్రసాద్, తిరుచానూరు సీఐ సునీల్ కరుణాకరరెడ్డిని ప్రశ్నించారు. వైకాపా హయాంలో 2023 నవంబరు 4వ తేదీన కరుణాకరరెడ్డి, ఆయన అనుచరులు తిరుపతి రూరల్ మండలంలోని తనపల్లిలో తనకు చెందిన 7.91 ఎకరాల అప్రూవ్డ్ లేఅవుట్‌లోకి దౌర్జన్యంగా ప్రవేశించి దశాబ్దాల కిందట నాటిన మామిడి, టేకు, జామ, నేరేడు చెట్లను కొట్టేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ భూమిలో నుంచి భూమన కుటుంబానికి చెందిన మామిడి తోటకు రోడ్డు వేసేందుకు యత్నించారని, అక్కడున్న తన మనుషులను బెదిరించారని వెంకటేశ్వర ప్రసాద్ వివరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను తిరుచానూరు సీఐ సునీల్‌కు అందజేశారు. ఈనెల 12న బాధితుడు ఫిర్యాదు ఇవ్వగా అదేరోజు పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై భూమన, ఆయన కుటుంబసభ్యులు హైకోర్టును ఆశ్రయించగా విచారణకు సహకరించాలని స్పష్టం చేసింది. దర్యాప్తు కొనసాగించవచ్చని అధికారులకు సూచించింది. ఈ క్రమంలో భూ ఆక్రమణలకు సంబంధించి భూమనను పోలీసులు ప్రశ్నించారు.

# అద్దెకున్న యువకుడి దురాగతం

## ప్రశ్నించిన పాపానికి ఓనర్ దారుణహత్య

విశాఖపట్టణం,ఆగస్ట్20 : విశాఖ నగరంలో ఓ విశ్రాంత ఉద్యోగి దారుణ హత్యకు గురయ్యారు. ఇంట్లో అద్దెకున్న వారిని ప్రశ్నించినందుకు వారే ఈ హత్యకు ఒడిగట్టారు. వివరాల్లోకి వెళితే.. ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఓ అపార్ట్‌మెంట్ ఎ÷-లాట్‌లో అ÷-దదెకు ఉన్న ఐదుగురు యువకులు మూడు రోజుల క్రితం ఎ÷-లాట్‌ను ఖాళీ చేశారు. అయితే, వారు ఖాళీ చేసిన ఫ్లాట్‌లోని సామగ్రి ధ్వంసం చేశారనే కారణంతో యజమాని దుర్గాప్రసాద్ యువకులను పిలిపించారు. ఆయనతో మాట్లాడేందుకు వచ్చిన ఇద్దరు యువకులు వాగ్వాదానికి దిగడంతో ఘర్షణ జరిగింది. వారిలో ఓ యువకుడు దుర్గాప్రసాద్‌పై దాడి చేయడంతో ఆయన మృతి చెందినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కొండా సుష్మిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఆగ్రహం


- ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరిక
- సుష్మిత మాటలు జాగ్రత్త అంటూ హెచ్చరించిన ఇందిరా శోభన్



హైదరాబాద్, ఆగస్టు 20: మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, పార్టీలోని అంతర్గత పరిణామాలను లక్ష్యంగా చేసుకుని చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. సీఎం రేవంత్ రెడ్డి గతంలో తమ ఇంటికి వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అప్పట్లో ఆయనకు ఇచ్చిన గౌరవాన్ని గుర్తుచేశారు. సీఎం పదవిలో ఉన్నంత మాత్రాన ఎవరిని పడితే వారిని తక్కువ చేసి మాట్లాడకూడదని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించడం సరికాదని ఆమె ఘాటుగా స్పష్టం చేశారు. దీంతో పాటు.. రాజకీయాల్లో తన సొంత భవిష్యత్తుపై స్పష్టతనిస్తూ వచ్చే శాసనసభ ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు తనకు పూర్తి అర్హతలు ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్నట్లు బహిరంగంగా ప్రకటించారు. పార్టీ స్థాపన, అభివృద్ధిలో తమ కుటుంబం చేసిన త్యాగాలను వివరిస్తూ, తమకు జరుగుతున్న అన్యాయంపై మౌనంగా ఉండేది లేదని తెలిపారు. అవసరమైతే ఏ స్థాయికైనా వెళ్లి పోరాడతానని సీఎం వర్గానికి, పార్టీ నాయకత్వానికి ఆమె స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ఈ వ్యాఖ్యలు సొంత పార్టీలోనే కాక రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపా యి. తాజాగా దీనిపై గాంధీ భవన్‌లో కాంగ్రెస్ మహిళా నేతలు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత ఇందిరా శోభన్, కొండా సుష్మితపై తీవ్ర స్థాయిలో విరు చుకుపడ్డారు. 'సుష్మితా.. మాటలు జాగ్రత్త' అంటూ హెచ్చ రించిన ఆమె, సుష్మిత వైఖరిని, ప్రవర్తనను పూర్తిగా తప్పుబ ట్టారు. కొండా సురేఖ తమ అక్క కాబట్టి, ఆ బంధాన్ని గౌరవిస్తూనే కొండా సుష్మితకు ఒక అక్క కూతురిగా మర్యా ద ఇస్తున్నామని చెప్పారు. అయితే అసలు సుష్మిత పార్టీలో ఉందా లేదా అన్నది స్పష్టం చేయాలని సూచించారు. ప్రస్తుత ఎమ్మెల్యేల గురించి ముఖ్యమంత్రి మాట్లాడకపోతే ఇంకెవరి గురించి మాట్లాడతారని ప్రశ్నిస్తూ, పార్టీ లైన్‌లో ఉండి పని చేయడం నేర్చుకోవాలని హితవు పలికారు. సుష్మిత మాట్లాడే తీరు ఆమె తల్లిదండ్రుల పెం పకాన్నే ప్రశ్నించేలా ఉందని ఇందిరా శోభన్ వ్యాఖ్యా నించారు. సినిమా లు చూసి డ్యామేజీ సింపుల్ డైలాగులు కొట్టడం రాజకీయాల్లో నడవదని స్పష్టం చేశారు. సుష్మిత వెనక ఉండి బీఆర్ఎస్ లేదా బీజేపీ నేతలు ఇలా మాట్లాడి స్తున్నారనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. మంత్రి పదవి తన తల్లికి దక్కిందంటే అది ఆమె కుటుంబానికి, సామాజిక వర్గానికి వచ్చిన గౌరవమే కదా అని గుర్తుచేశారు. సీఎం రేవంత్ రెడ్డి కుటుంబానికి సంబంధించి ఏ పదవులు లేకపోయినా, వారిని వివాదాల్లోకి గురిచేయడం సరికాద న్నారు. గతంలోనే కొండా సురేఖ ఒకసారి క్షమాపణలు చెప్పారని, ఇప్పుడు మళ్లీ ఇలాంటి వివాదాలు సృష్టించడం వల్ల పక్క పార్టీలకే అవకాశం ఇచ్చినట్లవుతుందని మండి పడ్డారు. ఎవరికైనా చిట్టా ఉంటే దానిని దర్యాప్తు సంస్థలకు ఇవ్వాలని, ఊరికే బెదిరింపులకు దిగకూడదని అన్నారు. పొలిటికల్ మెచ్యూరిటీ లేకుండా మాట్లాడుతున్నారని, రేవంత్ రెడ్డి అభిమానులు ఇలాంటి వ్యాఖ్యలను చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. కౌంటర్ ఇస్తే మరింత రెచ్చిపో తానని సుష్మిత అంటున్నారని, అలా రెచ్చిపోతే పుచ్చిపోతా వని గట్టిగా హెచ్చరించారు. పార్టీ కోసం ఎంతో కష్టపడిన కార్యకర్తలకు పదవులు అడగాలి తప్ప,తనేం చేసిందని ఎమ్మెల్యే పదవి కోరుతోందో చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రయోజ నాల కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రిపై ఇష్టమొ చ్చినట్లు మాట్లాడటం తగదని, ఇకనైనా సుష్మిత తన తాటా కు చప్పుళ్లు కట్టిపెట్టి ప్రవర్తన మార్చుకోవాలని స్పష్టం చేశారు.

# రాజీవ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నివాళి

- వీర్‌భూమి వద్ద నివాళి అర్పించిన సోనియా కుటుంబం
- ఎక్స్ వేదికగా రాజీవ్‌ను స్మరించుకున్న ప్రధాని మోడీ





న్యూఢిల్లీ,ఆగస్ట్20 : భారతదేశ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేతలు గురువారం ఘన నివాళులు అర్పించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలు ఆయనకు అంజలి ఘటించారు. వారంతా రాజీవ్ గాంధీ స్మారక చిహ్నమైన వీరభూమిని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పార్టీ షేర్ చేసింది. ఈ సందర్భంగా ఆధునిక భారతదేశ నిర్మాణంలో రాజీవ్ గాంధీ కృషి ఎప్పటికీ స్మరించబడుతుందని కాంగ్రెస్ పేర్కొంది. అలాగే, దేశవ్యాప్తంగా ఉన్న ఆ పార్టీ శ్రేణులు నేడు మాజీ ప్రధాని జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎక్కడికక్కడ రాజీవ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. మరోవైపు రాజీవ్ గాంధీకి ప్రధాని నరేంద్ర మోదీ కూడా నివాళులు అర్పించారు. సద్భావనా దివస్ సందర్భంగా ఆయనను మోదీ స్మరించుకున్నారు. 'భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు' అంటూ ఎక్స్ వేదికగా మోదీ పోస్టు చేశారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నేడు సద్భావనా దివస్ జరుపుకుంటారు. ఇందులో జాతీయ ఐక్యత, శాంతి, సామరస్యం, యువతపై దృష్టి, లౌకికవాదం వంటి అంశాలు ఉన్నాయి. విభిన్న వర్గాల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం, కుల, మత, జాతి భేదాలకు అతీతంగా సోదరభావాన్ని పెంపొందించడం.. ఆధునిక, సమ్మిళిత దేశ నిర్మాణానికి దోహదపడేలా భారతీయ యువతను ప్రేరేపించడం వంటివి రాజీవ్ గాంధీ దార్శనికతలో భాగం. అంతేకాకుండా, భిన్నత్వంలో ఏకత్వం అనే భారతదేశ సంప్రదాయాలు, విలువలను నిలబెట్ట డానికి ఆయన కృషి చేశారు. కాగా, ఇందిరా గాంధీ హత్య అనంతరం 1984వ సంవత్సరంలో భారతదేశానికి 40 ఏళ్ల వయసులో రాజీవ్ గాంధీ 6వ ప్రధానమంత్రి అయ్యారు.

# ఆదాని డేటా సంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు

## రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ఆమోదం

అమరావతి,ఆగస్ట్20 : ఏపీలో డేటా సెంటర్ల ఏర్పాటుపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అదానీ ఇన్ఫ్రా ప్రతిపాదనలకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ఆమోదం తెలిపింది. విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో గూగుల్ డేటా సెంటర్ నిర్మాణానికి సంబంధించిన విక్రయ ఒప్పందాల్లో మార్పులకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అదానీ ఇన్ఫ్రా అనుబంధ సంస్థలైన విశాఖ హైపర్‌స్కేల్, మెగా, రాంబిల్లి డేటా సెంటర్ పార్కులకు సవరించిన నిబంధనలు వర్తించనున్నాయి. రాష్ట్రంలో డేటా సెంటర్ల ద్వారా భారీ పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో విదేశీ వాణిజ్య రుణాలు పొందేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. భూ కేటాయింపు రద్దు నోటీసులు జారీ చేయడానికి ముందు సంస్థలకు 30 రోజుల సమయం ఇచ్చేలా ఒప్పందంలో సవరించింది. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5.84 ఎకరాల భూమిని అదానీ సంస్థకు లీజుకు కేటాయించేం దుకు నిర్ణయం తీసుకున్నారు. దేవాదాయ శాఖ భూములకు వర్తించే లీజు రేట్ల ప్రకారం, ఎస్ఆర్ఓ విలువలో 3 శాతం చొప్పున లీజు రేటును నిర్ణయించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. జీఎస్టీ ఆదాయం రాష్ట్రానికే వచ్చేలా డేటా సెంటర్ నిర్మాణాలు, సరఫరాదారులు ఏపీలోనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏపీ ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# పంటల బీమా విషయంలో రైతులు త్వరపడాలి

## మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపు

అమరావతి, ఆగస్ట్ 20 : ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం, అనిశ్చిత వర్షపాతం పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు పంటల బీమా విషయంలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. పంటల బీమా నమోదు చేసుకునేందుకు ఈ నెలాఖరు వరకే గడువు ఉన్నందున రైతులు ఆలస్యం చేయకుండా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ వేదికగా పిలుపునిచ్చారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా మారతాయో అంచనా వేయలేమని, ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావం వంటి పరిస్థితుల్లో రైతుకు ఆర్థిక రక్షణ కల్పించడంలో పంటల బీమా అత్యంత కీలకమని మంత్రి పేర్కొన్నారు. రైతులు చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కోరారు.

రైతుపై ప్రీమియం భారం చాలా స్వల్పమే..పంటల బీమా కోసం రైతులు చెల్లించాల్సిన ప్రీమియం వాటా చాలా తక్కువగా ఉంటుందని అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రాంతం, పంటను బట్టి రైతు వాటా మారుతుందని, కొన్ని ప్రాంతాల్లో రైతు చెల్లించాల్సిన మొత్తం అత్యంత స్వల్పంగా ఉందన్నారు. మిగిలిన ప్రీమియం భారాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తున్నాయని వివరించారు. స్వల్ప మొత్తాన్ని చెల్లించడం ద్వారా పంట నష్టం సంభవించినప్పుడు బీమా రక్షణ పొందే అవకాశం ఉన్నందున రైతులు దీనిని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.

ఎమ్మెల్యేలు ప్రత్యేక చొరవ తీసుకోవాలి..పంటల బీమా నమోదును కేవలం వ్యవసాయ శాఖ కార్యక్రమంగా చూడకుండా ప్రజాప్రతినిధులు కూడా బాధ్యత తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. ప్రతి ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో రైతులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, పంటల బీమా వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్హులైన రైతులందరూ బీమా నమోదు చేసుకునేలా ఎమ్మెల్యేలు చొరవ చూపాలని కోరారు. ఎల్‌నినో ప్రభావం ఉన్న నేపథ్యంలో రైతులు పంటల బీమాను తేలికగా తీసుకోవద్దు. ఈ నెలాఖరు వరకే అవకాశం ఉంది. చివరి రోజు వరకు వేచి చూడకుండా ప్రతి రైతు వెంటనే నమోదు చేసుకోవాలి. స్వల్ప ప్రీమియంతో లభించే బీమా రక్షణను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి అని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

# ధాన్యం బకాయిల ఎగవేత

## రైలుమిల్లర్లపై చర్యలకు రంగం సిద్ధం

## ఇడికి నివేదిక అందచేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్, ఆగస్టు 20: తెలంగాణలో ప్రభుత్వ ధాన్యం బకాయిలను భారీగా ఎగవేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రైస్ మిల్లర్లపై సివిల్ సప్లయ్ శాఖ చర్యలకు సిద్ధమవుతోంది. ప్రభుత్వానికి భారీ మొత్తంలో బకాయిపడిన 20 మంది రైస్ మిల్లర్ల జాబితాను సివిల్ సప్లయ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి అందజేసినట్లు సమాచారం. ప్రభుత్వానికి చెల్లించాల్సిన ధాన్యం బకాయిలను మిల్లర్లు ఉద్దేశపూర్వకంగా నిలిపివేసినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అంతేకాకుండా, ధాన్యం లావాదేవీల్లో అక్రమ మార్గాల్లో నిధులు సమీకరించడం.. హవాలా రూపంలో డబ్బులు సంపాదించడం వంటి ఆరోపణలు కూడా మిల్లర్లపై ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయా మిల్లర్ల ఆస్తులు, బ్యాంకు లావాదేవీలు, ఆర్థిక వ్యవహారాలు, ధాన్యం కొనుగోళ్లు?మిల్లింగ్‌కు సంబంధించిన రికార్డులపై సమగ్రంగా దర్యాప్తు చేయాలని ఈడీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ప్రభుత్వ ధాన్యం బకాయిలను చెల్లించకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న మిల్లర్లపై కఠిన చర్యలకు పోలీస్ శాఖ కూడా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మొత్తం 9 మంది రైస్ మిల్లర్లపై పీడీ యాక్ట్ ప్రయోగించే దిశగా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిల విషయంలో పలుమార్లు నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడం, బకాయిలను భారీగా పెండింగ్‌లో ఉంచడం, ఆర్థిక అక్రమాలకు పాల్పడినట్లు అనుమానాలు ఉండటంతో ఈ చర్యలకు అధికారులు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

# రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువు

## బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు

హైదరాబాద్, ఆగస్టు 20: రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయని బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు ధ్వజమెత్తారు. ఎక్కడ చూసినా ఏదో మూల ప్రతిరోజు నేరాలు జరుగుతున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాంతిభద్రతలను గాలికొదిలేశారని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత దుయ్యబట్టారు. తెలంగాణ భవన్‌లో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జడ్పీ మాజీ చైర్మన్ తుల ఉమతో కలిసి మాట్లాడారు. ఒక్క ఇంట్లోనే ఆరుగురు మహిళలు హత్యకు గురయిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో దాపురించిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని వారు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు మళ్లీ వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో డ్రగ్స్, గంజాయి, మద్యం వల్ల యువత బలైపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చదువు చెప్పే టీచర్‌కు విద్యార్థుల నుంచి రక్షణ లేకుండా పోయిందని అన్నారు. కరీంనగర్ లో పట్ట పగలు జ్యువెల్లరీ షాప్ లో దొంగతనం, కేంద్ర మంత్రి కుమారుడు యువతిపై అసభ్యప్రవర్తన, విచ్చలవిడిగా డ్రగ్స్ విక్రయాలు తదితర ఘటనలు ప్రజలను కలవరపాటుకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ షీ టీమ్స్ ఏర్పాటు చేసి మహిళలకు భద్రత కల్పించారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యాపారాలపై ఉన్న ప్రేమ ప్రజలపై లేదని వెల్లడించారు. డ్రగ్స్ అరికట్టడంలో ఈగల్ ఫోర్స్ పని చేస్తుందా ? ఈగలు కొడుతుందా అనే అనుమానం వస్తోందని విమర్శించారు. కొండమ్మలెపల్లిలో ప్రిన్సిపాల్ రూపా రెడ్డి హత్య వెనుక డ్రగ్స్ మాఫియా హస్తంపై విచారణ చేయాలని, ఈ హత్య వెనుక ఏమైనా కుట్ర ఉందా అనే కోణంలో విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

# 26 మిలాదున్ నబీ సెలవు

అమరావతి,ఆగస్ట్20 : మిలాద్-ఉన్-నబి పండుగకు సంబంధించిన సెలవు తేదీని మారుస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముందుగా ప్రకటించిన ఆగస్టు 25కు బదులుగా ఆగస్టు 26వ తేదీని బుధవారం సాధారణ సెలవు దినంగా ప్రకటించింది. చంద్ర దర్శనం ఆధారంగా ఈ ఏడాది మిలాద్-ఉన్-నబి పండుగ ఆగస్టు 26న వస్తుందని ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు ప్రభుత్వానికి తెలియజేసింది. సెలవు తేదీని సవరించాలని వక్ఫ్ బోర్డు సీఈఓ చేసిన విజ్ఞప్తి మేరకు సెలవు తేదీని సవరిస్తూ నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 26ను సాధారణ సెలవు దినంగా ప్రకటిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జె. శ్యామల రావు అధికారికంగా జీవో జారీ చేశారు.

# బార్ అసోసియేషన్‌కు జధ్యాల రవిశంకర్ ఎన్నిక

న్యూఢిల్లీ,ఆగస్ట్20 : సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికల్లో జంధ్యాల రవిశంకర్ ఘన విజయం సాధించారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్‌లో సీనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. గుంటూరు జిల్లా తెనాలికి చెందిన జంధ్యాల రవిశంకర్..ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్ర విద్యను పూర్తి చేసి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్‌ను ప్రారంభించారు. గతంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్లు, గవర్నర్లకు న్యాయ సలహాదారుగా రవిశంకర్ విశేష సేవలు అందించారు. గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు రాజధానుల బిల్లుకు వ్యతిరేకంగా ఏపీ హైకోర్టులో ఆయన వాదనలు వినిపించారు. గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు రాజధానుల బిల్లుకు వ్యతిరేకంగా ఏపీ హైకోర్టులో ఆయన వాదనలు వినిపించారు.

# (మొదటిపేజీ తరువాయి)

## కమిషన్‌ల కోసమే 22ఏ జాబితా

కొత్తపేట ప్రాంతాలలో కార్పొరేట్ స్థాయి హాస్పిటల్స్ నిర్మాణ పనులు చేపట్టిందని వివరించారు. తమ ప్రభుత్వ హయాంలోనే 60 శాతం పనులు పూర్తయ్యాయి అనే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు. సనత్ నగర్ టిమ్స్‌ను కట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకోవడం అవివేకమని విమర్శించారు. హాస్పిటల్ లో అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పించకుండా హడావుడిగా ప్రారంభించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. హాస్పిటల్ ప్రారంభోత్సవ సభలో అధికారిక కార్యక్రమం అనే సోయి లేకుండా వైద్యులు, నర్సింగ్ విద్యార్థుల ముందు ముఖ్యమంత్రి నోటికొచ్చినట్లు పచ్చి అబద్ధాలు మాట్లాడారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డి రిబ్బన్ కటింగ్ లు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన భాషను మార్చుకోవాలని, నోటిని అదుపులో పెట్టుకోవాలని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. బాధ్యత గల పదవిలో ఉంటూ గౌరవం, సంస్కారం లేకుండా నోటికొచ్చినట్లు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. తమకు సంస్కారం అడ్డం వస్తుందని, లేదంటే మీకన్నా ఎక్కువ మాట్లాడగలమని చెప్పారు. ప్రజాపాలన అని ఒక వైపు ప్రచారం చేసుకుంటూ మరో వైపు నిర్బంధాలు, అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## వికసిత్ భారత్ నిర్మాణంలో దక్షిణాది కీలకం

చట్టబద్ధ రాజధాని హోదా సాధించామని ఈ సందర్భంగా ఏపీ సీఎం గుర్తు చేశారు. వనరుల లోటు, సెక్షన్ 56లోని అంశాలను పరిష్కరించాలనీ కేంద్రాన్ని ఆయన కోరారు. దుగ్గరాజుపట్నం పోర్టు, గ్రీ÷నైరీ ప్రతిపాదనలకు వేగంగా అనుమతులు ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని కేంద్రానికి స్పష్టం చేశారు. అలాగే కడప జేఎస్‌డబ్ల్యూ రైల్వే లింక్‌కు కూడా కేంద్ర అనుమతులు మంజూరు చేయాలన్నారు. గోదావరి–కావేరి నదుల అనుసంధానంతో 500 టీఎంసీలకుపైగా నీటిని మళ్లించే ప్రతిపాదన ఉందన్నారు. గోదావరి - కావేరి అనుసంధానంతో తమిళనాడు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారమని ఆయన అభిప్రాయపడ్డారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు కలిసి నదీ జలాలపై సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గంగా - కావేరి నదుల అనుసంధానానికి దీర్ఘకాలిక జాతీయ ప్రణాళిక ఆవశ్యకతను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వివరించారు. నదుల అనుసంధానంపై కాలపరిమితితో కూడిన డీపీఆర్‌లు, అనుమతులు ఇవ్వాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కోరారు. సహకారం, సమన్వయంతోనే దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాన్ని దక్షిణాది రాష్ట్రాల సీఎంలు కొనియాడారు. దక్షిణాది రాష్ట్రాల సమగ్రాభివృద్ధి గురించి ఎంతో విజన్‌తో సీఎం చంద్రబాబు మాట్లాడారని ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు ముఖ్యమంత్రులు పేర్కొన్నారు. సీనియర్ నాయకుడిగా విశాల దృక్పథంతో అన్ని రాష్ట్రాల అభివృద్ధి గురించి మాట్లాడారంటూ సీఎం చంద్రబాబును కర్ణాటక సీఎం డీకే శివకుమార్ ప్రశంసించారు.

## ఎర్రబెల్లి కాలువ బాటతో ఉద్రిక్తత



పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యంపై బీఆర్‌ఎస్ తరఫున ఉద్యమిస్తామన్నారు. ఎర్రబెల్లిని భేషరతుగా విడుదల చేయాలని ఆందోళనకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కాగా తోపులాటలో ఎర్రబెల్లికి నుదుటికి స్వల్పంగా గాయం కావడంతో పోలీసులు దవాఖానకు తరలించి చికిత్స చేయించారు.

## శ్రీనివాసరెడ్డి అక్రమాస్తులు వందకోట్లు

ఉన్నాయని.. వాటిని సీజ్ చేశామంది. బ్యాంకులో 46 తులాల బంగారం తాకట్టు పెట్టి రుణం తీసుకున్నట్లు గుర్తించారు. నివాస్‌రెడ్డి ఆస్తుల మొత్తం విలువ సుమారు రూ.6.87 కోట్లు ఉందని.. బహిరంగ మార్కెట్లో వీటి విలువ వందల కోట్ల రూపాయిలు ఉంటుందని అంచనాకు వచ్చినట్లు తెలిపింది. ఈ మేరకు విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో ఏసీబీ వివరించింది. గతంలోనూ.. 2009లో శ్రీనివాస్‌రెడ్డిపై ఆదాయానికి మించిన ఆస్తులు కేసు నమోదు చేసినట్లు గుర్తు చేసింది. అప్పట్లో మహేశ్వరం మండలంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారని ఏసీబీ అధికారులు వివరించారు.

## రాష్ట్రంలో అధ్వాన్నంగా స్కూళ్లు

**మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి : అభిజీత్ దీప్కే డిమాండ్**

ముంబై,ఆగస్ట్20 : మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి దాదా భూసే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని స్కూళ్లల్లో మౌలిక వసతుల సరిగా లేని వైనంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వారం ప్రారంభించిన స్కూల్ ఠీక్ కరో కార్యక్రమం లో భాగంగా తాజాగా ఆయన లాతూర్ జిల్లాలోని ఉజనీ గ్రామం లోని జిల్లా పరిషత్ స్కూల్‌ను సందర్శించారు. స్కూళ్లల్లో సరైన తరగతి గదులు, బెంచీలు, టాయిలెట్లు, స్కూళ్లకు వెళ్లేందుకు భద్రమైన రోడ్లు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మౌలిక వసతులు లేకుండా పిల్లలు ఎలా చదువుకుంటా రని ప్రశ్నించారు. స్కూళ్ల పరిస్థితి సరిగా లేని తీరుపై ప్రజాప్రతినిధులే బాధ్యత వహించాలని అన్నారు. విద్యాశాఖకు వారు తగిన ప్రాధాన్యం ఇచ్చేలా ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. కొన్ని స్కూళ్లల్లో పిల్లల పరిస్థితి జంతువుల కంటే దారుణంగా ఉందని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి మంచీ చేయలేని రాజకీయ నాయకులకు ప్రజలు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. వాళ్లు ప్రజాప్రతినిధులు అయ్యాక హెలికాప్టర్లలో తిరుగుతారని ఓటు వేయాలా అని ప్రశ్నించారు. తమ పిల్లలు ఎలాంటి పరిస్థితుల్లో చదువుకుంటున్నారో ప్రజలు పరిశీలించుకోవాలని అన్నారు. ప్రజాప్రతినిధుల ఇళ్లల్లోని పెంపుడు జంతువులకు ఇంతకంటే మంచి వసతులు ఉన్నాయని అన్నారు. విద్యాశాఖపై దృష్టిపెట్టాలని తమ గ్రామానికి వచ్చే ప్రతి నేతనూ కోరాలని ప్రజలకు సూచించారు.

## లద్దాఖ్‌లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు

**కేంద్రం నిర్ణయించిందన్న అమిత్ షా**

న్యూఢిల్లీ,ఆగస్ట్20: కేంద్రపాలిత ప్రాంతమైన లద్దాఖ్‌లో హైకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేసేందుకు కేంద్రం నిర్ణయించింది. జమ్మూకశ్మీర్ హైకోర్టు బెంచ్‌ను లద్దాఖ్‌లో ఏర్పాటు చేసేందుకు ప్రధాని మోదీ సారథ్యంలోని కేంద్ర కేబినెట్ నిర్ణయించిందని హోం మంత్రి అమిత్ షా గురువారం తెలిపారు. బెంచ్ ఏర్పా టుతో లద్దాఖ్ ప్రజలకు న్యాయం మరింత చేరువవుతుందని చెప్పారు. ప్రస్తుతం జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్ర పాలిక ప్రాంతాలకు ఒకే హైకోర్టు ఉన్న విషయం తెలిసిందే. కేంద్రం 2019లో జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని విభజించి రెండు కేంద్ర పాలిత ప్రాంతాలను ఏర్పాటు చేసింద. ఇదిలా ఉంటే, కేంద్రం బుధ వారం రూ.9,450 కోట్ల విలువైన నాలుగు రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఖరగ్‌పూర్–భద్రక్ మధ్య, భద్రక్– హరిదాస్‌పూర్ మధ్య అదనపు రైల్వే లైన్ ఏర్పాటు చేయడంతో పాటు ఏపీ–తమిళనాడు, కటక్, పారాదీప్ మధ్య అదనపు లైన్‌ను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది. 2030–31 కల్లా వీటి నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## అమరావతిలో ఎంట్రీకి వివిధ రహదారులు

**పురోగతిని పరిశీలించిన మంత్రి నారాయణ**



అమరావతి,ఆగస్ట్20 : రాజధాని అమరా వతిలో ఎంట్రీకి మరిన్ని రహదారులను త్వ రితగతిన అందు బా టులోకి తీసుకొచ్చే ందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అందులో భాగంగా సీడ్ యాక్సె స్ రోడ్డు ప్రారంభంతో ఇతర రహదారుల కనెక్టివిటీపై మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి నారాయణ దృష్టి సారించారు. గురువారం వివిధ రహదారి నిర్మాణ పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. మంగళగిరి నుంచి అమరావతికిలోకి ప్రవేశించే ఇ 15 రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రికి అధికారులు వివరిం చారు. 16వ నెంబర్ జాతీయ రహదారి నుంచి ఎయిమ్స్ ద్వారా అమరావతిలోకి ఇ 13 రోడ్డు ప్రవేశించనుంది. సీడ్ యాక్సెస్ రోడ్డు మూడో ఫేజ్‌లో నిర్మించే ఎలివేటెడ్ కారిడార్ (స్టీల్ బ్రిడ్జి - మణిపాల్ హాస్పిటల్) పనులు కూడా త్వరగా ప్రారంభిం చాలని అధికారులకు మంత్రి నారాయణ సూచించారు. సీడ్ యాక్సెస్ రోడ్డుకు సమాంతరంగా కరకట్టను వెడల్పు చేస్తూ ప్రకాశం బ్యారేజీ వరకూ ఇ 1 రోడ్డును నిర్మిస్తున్నారు. ఆయా రోడ్ల నిర్మాణాలకు అవసరమైన రైల్వే ఇతర అనుమతులు దాదా పు కొలిక్కి వచ్చాయని మంత్రి నారాయణ దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. రోడ్ల పనులకు ఆటంకాలు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా కలెక్టర్‌ను ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశానికి సీఆర్డీఏ కమిషనర్ విజయరామరాజు, అడిషనల్ కమిషనర్ కార్తీక్, గుంటూరు జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మతోపాటు వివిధ శాఖల ఇంజినీర్లు హాజరయ్యారు.

## హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం

- హాజరైన ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి సీఎంలు





మహాబలిపురం,ఆగస్టు 20 : హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం మహాబలిపురంలో జరిగింది. ఈ సమావేశంకు ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి సీఎంలు హాజరయ్యారు. సమావేశంలో ఏపీ సహాదక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి గురించి సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. రాష్ట్రాల మధ్య విశ్వాసం, పరస్పర సహకారంతో సమస్యల పరిష్కారం జరగాలని సీఎం సూచించారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్, డ్రై పోర్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. దక్షిణాది విద్యుత్ గ్రిడ్‌ను జాతీయ గ్రిడ్ తో అనుసంధానించడంతోపాటు దక్షిణాది రాష్ట్రాల యూని వర్సిటీలు, స్కిల్లింగ్ సంస్థలతో ఉమ్మడి కన్సార్టియం ఏర్పాటు చేయాలని స్పష్టం చేసారు. విపత్తుల సమయంలో రాష్ట్రాలు పరస్పరం సహకరించుకునే మ్యూచువల్ ఎయిడ్ ఫోర్స్ ఏర్పాటు ప్రతిపాదించిన చేసారు. తిరుపతి నుంచి కాశీ, అయోధ్య, చార్‌ధామ్ వరకు ఉమ్మడి ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేయాలని కోరిన ముఖ్యమంత్రి దేశ జీడీపీలో దక్షిణాది రాష్ట్రాల వాటా సుమారు 31 శాతం ఉందన్నారు. 2047 నాటికి దక్షిణాది ఆర్థిక వ్యవస్థ 10 ట్రిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని వెల్లడించారు. వికసిత్ భారత్ నిర్మాణంలో దక్షిణాది కీలక ఆర్థిక శక్తిగా ఎదగాలనీ ప్రసంగంలో పేర్కొన్న సీఎం, విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సంస్థలు 12 ఏళ్లుగా ఇంకా విభజనకు నోచుకోలేదనీ వెల్లడించారు. కావేరి నదుల అనుసం ధానంతో 500 టీఎంసీలకు పైగా నీటిని మళ్లించే ప్రతిపాదన చేసిన సీఎం, గోదావరి, కావేరి అనుసంధానంతో తమిళనాడు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వ్యాఖ్యానించారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు కలిసి నదీ జలాలపై సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. గంగా, కావేరి నదుల అనుసంధానానికి దీర్ఘకాలిక జాతీయ ప్రణాళిక అవసరం అన్న చంద్రబాబు, నదుల అనుసంధానంపై కాలపరిమితితో కూడిన డీపీఆర్‌లు, అనుమతులు ఇవ్వాలన్నారు. సీఎం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాన్ని కొనియాడిన దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు దక్షిణాది రాష్ట్రాల సమగ్రాభివృద్ధి గురించి ఎంతో విజన్ తో మాట్లాడారని పేర్కొన్నారు. విశాల దృక్పథంతో అన్ని రాష్ట్రాల అభివృద్ధి గురించి మాట్లాడారని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ ప్రశంసించారు .

## పాలిటెక్నిక్‌ల విలీనంపై అపోహలు తగవు

- నైపుణ్య శిక్షణ అందించాలన్నదే ప్రభుత్వ ఆలోచన
- మంత్రి వివేక్ వెంకటస్వామి



హైదరాబాద్,ఆగస్ట్20 : ఇటీవల స్కిల్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్‌ల విలీనంపై నెలకొన్న అపోహలకు మంత్రి వివేక్ వెంకటస్వామి తెరదించారు. స్కిల్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్ కాలేజీల విలీనంపై కొందరు అపోహలు, తప్పుడు ప్రచారం చేస్తున్నారని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. పాలిటెక్నిక్‌లను మరింత అప్‌గ్రేడ్ చేసి, విద్యార్థులకు మెరుగైన నైపుణ్య శిక్షణ అందించాలనే ఉద్దేశంతోనే వాటిని స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకొస్తున్నామని స్పష్టం చేశారు. బ్లూ కాలర్ ఉద్యోగాల్లోనూ తెలంగాణ యువత ముందుండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాలిటెక్నిక్ కాలేజీల లెక్చరర్లు, సిబ్బంది ప్రభుత్వ ఉద్యోగులుగానే కొనసాగుతారని, వారి సర్వీసు భద్రతకు ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. డిప్యూటేషన్, బదిలీల విధానంలోనూ ఎలాంటి మార్పులు ఉండవని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసినప్పటికీ పాలిటెక్నిక్ ఫీజుల్లో ఎలాంటి మార్పు ఉండదని, విద్యార్థులు ఈసెట్ ద్వారా బీటెక్ రెండో సంవత్సరంలో లేటరల్ ఎంట్రీ పొందే విధానం యథావిధిగా కొనసా గుతుందని మంత్రి స్పష్టం చేశారు. అలాగే పాలిసెట్‌ను కూడా కొనసాగిస్తామని తెలి పారు. పాలిటెక్నిక్ విద్యార్థులు, లెక్చరర్లకు విలీనంతో మరిన్ని ప్రయోజనాలు కల్పించేం దుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. విద్యార్థులకు రూ.2 వేల స్టైఫండ్ అందించే అంశంపై కూడా కసరత్తు చేస్తున్నామని చెప్పారు. వరంగల్‌లో విద్యార్థి పట్ల అనుచి తంగా ప్రవర్తించిన సీఐపై చర్యలు తీసుకుని బదిలీ చేశామని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలిటెక్నిక్ కాలేజీలను పట్టించుకోలేదని విమర్శించారు. విద్యార్థుల ఆందోళనల వెనుక రాజకీయ ప్రోద్బ లం ఉందని ఆరోపించిన మంత్రి.. రాజకీయ పార్టీల తప్పుడు ప్రచారాన్ని విద్యార్థులు, ఉద్యోగులు నమ్మవద్దని సూచించారు. శక్తి శాఖ పేరును కార్మిక శాఖగా కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు వస్తున్నాయని, శాఖ పేరులో 'కార్మిక' పదం కూడా ఉండేలా మార్పులు చేసే ఆలోచన ఉందని వెల్లడించారు.

## రైలు భూ భద్రత కోసమే భూ భారతి





- గతంలో బోగస్ పాస్ పుస్తకాలతో రైతుభరోసా స్వాహా
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

ఖమ్మం,ఆగస్ట్20 : గత ప్రభుత్వ హయాంలో భూమి లేకపోయినా బోగస్ పాస్‌పుస్తకాలు సృష్టించి రైతుబంధు నిధులు స్వాహా చేసిన ఘటనలు ఉన్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. రాజకీయాలకు అతీతంగా రైతులకు భద్రత కల్పించడమే లక్ష్యంగా భూ భారతి ద్వారా సర్వే చేపడుతున్నామని స్పష్టం చేశారు. రైతుల భూములకు భద్రత కల్పించడంతో పాటు భూ రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడమే భూ భారతి సర్వే ప్రధాన ఉద్దేశమని మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామంలో భూ రీ–సర్వేపై నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి నిర్వహించి వారి భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని మొత్తం ఏడు గ్రామాల్లో భూ భారతి కార్యక్రమం కింద భూ సర్వే ప్రారంభమైనట్లు మంత్రి తెలిపారు. గతొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 70 గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్నామని, ప్రతి ఆరు నెలలకు 70 గ్రామాల చొప్పున సర్వే కొనసాగించి ఏడాదిన్నర కాలంలో పక్రియను పూర్తి చేస్తామని తెలిపారు. సర్వే పక్రియలో రెవెన్యూ అధికారులు నిరంతరం కష్టపడుతున్నారని.. పూర్తయిన భూ వివరాలను కంప్యూటరీకరణ చేస్తున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. భూ భారతి చట్టాన్ని రైతులకు ఉపయోగపడేలా రూపొందించామని, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ధరణి వ్యవస్థలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పుల కారణంగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. ప్రస్తు తం బీఆర్ఎస్ నేతలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని, వాటికి స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. రంగులు వేరైనా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒక్కటేనంటూ రెండు పార్టీల మధ్య ఉన్న రాజకీయ బంధాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.

## సుష్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతం

- అందు9కు తనను బాధ్యులు చేయడం తగదు
- క్రమశిక్షణ లేఖను ఉపసంహరించుకోవాలన్న కొండా సురేఖ

హైదరాబాద్, ఆగస్టు 20: తన కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగతమని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. ఆ వ్యాఖ్యలతో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. గురువారం టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి ఆమె లేఖ రాశారు. ఈ సందర్భంగా తన కుమార్తె చేసిన వ్యాఖ్యలపై ఆ లేఖలో మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చారు. తన కుమార్తె అయినంత మాత్రాన.. ఆమె వ్యక్తిగత అభిప్రాయాలకు మరొకరు రాజకీయంగా బాధ్యత వహించాలనడం సముచితం కాదని స్పష్టం చేశారు. సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిగా చేయడం సహజ న్యాయ స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై, పార్టీ క్రమశిక్షణా నియమావళిపై తనకు సంపూర్ణ గౌరవం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలు, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఈ అంశంలో తన ప్రమేయం లేదని గుర్తించాలని కమిటీకి ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో తనకు జారీ చేసిన నోటీసును ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా క్రమశిక్షణా కమిటీని మంత్రి కొండా సురేఖ కోరారు. వరంగల్ జిల్లా గీసుకొండలో బుధవారం మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను ఆమె అభిమానులు నిర్వహించారు.

## ఖేలో ఇండియాలో పాల్గొనండి

- కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం ఆహ్వానం
- డిసెంబర్ 11 నుంచి 22 వరకు ఖేలో ఇండియా కార్యక్రమం
- మంత్రి వాకిటి శ్రీహరి ఆహ్వానం

న్యూఢిల్లీ,ఆగస్ట్20 :తెలంగాణలో డిసెంబర్ 11 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న ఖేలో ఇండియా కార్యక్రమంలో పాల్గొనాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలం గాణ ప్రభుత్వం ఆహ్వానించింది. ఈ మేరకు రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపారిశ్రా మికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు / క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ వీసీ / ఎండీ సోనిబాలాదేవి న్యూఢిల్లీలో కేంద్ర యువ జన వ్యవహా రాలు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయాను కలిసి కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు. తెలంగాణలో క్రీడా రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు యువ క్రీడాకారులకు జాతీయ స్థాయిలో మెరుగైన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఖేలో ఇండియా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి తెలంగాణను దేశ క్రీడా పటంలో మరింత బలమైన రాష్ట్రంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఇండియా కార్యక్రమ నిర్వహణ కోసం తెలంగాణను ఎంపిక చేసినందుకుగాను మంత్రి వాకిటి శ్రీహరి కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లాల వారీగా రెవెన్యూ సమీక్షలు

- సేమస్యలకు పరిష్కారం చూపే లక్ష్యం
- నేడు జగిత్యాలలో..రేపు నిజాబాద్‌లో సమీక్ష
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్20 : ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత చేరువ చేయడం, భూ సంబంధిత సమస్యలను క్షేత్రస్థా యిలోనే పరిష్కారం చూపడమే లక్ష్యంగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాల వారీగా సమీక్షలకు శ్రీకారం చుడుతున్నారు. శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే ఈ సమీక్షలు కేవలం అధికారిక సమావేశాలకే పరిమితం కాకుండా.. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కార మార్గాలను నిర్దేశిరచే విధంగా కొనసాగనున్నాయి. హైదరాబాద్ చుట్టుపక్కల జిల్లాల సమీక్షలను హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించడంతో పాటు, దూర ప్రాంత జిల్లాలకు మంత్రి స్వయంగా వెళ్లి అక్కడే సమీక్షలు నిర్వహించనున్నారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు, సబ్ రిజిస్ట్రార్లతో సహా సంబంధిత శాఖల అధికారులందరూ ఈ సమీక్షల్లో పాల్గొంటారు. ఆయా ప్రాంతాలకు సంబంధించిన ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలను కూడా సమీక్షల్లో భాగస్వాములను చేసి.. ప్రజల నుంచి వస్తున్న సమస్యలు, స్థానిక అవసరాలు, పరిష్కరించాల్సిన అంశాలను నేరుగా తెలుసుకునే విధంగా మంత్రిగారు ఈ సమీక్షలను నిర్వహించనున్నారు. రెవెన్యూ అంశాలతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, హౌసింగ్ పథకాల అమలు, లబ్దిదారుల ఎంపిక, ఇళ్ల నిర్మాణ పురోగతి, స్థలాల సమస్యలు తదితర అంశాలను కూడా జిల్లా సమీక్షల్లో మంత్రి పరిశీలించనున్నారు. జిల్లాల వారీగా చేపట్టనున్న సమీక్షల్లో భాగంగా శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షను జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నారు. శనివారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమీక్ష జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నారు.

## చట్టాలపై సమన్వయంతో సాగాలి

**పోలీసులు, న్యాయవ్యవస్థకు చీఫ్ జస్టిస్ సూచన**

హైదరాబాద్, ఆగస్టు20: కొత్త చట్టాల అమలుకు పోలీసులు, న్యాయవ్యవస్థ, ప్రాసిక్యూషన్, ఫోరెన్సిక్, వైద్య, జైళ్ల శాఖల మధ్య బలమైన సమన్వయం అవసరమని తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ పేర్కొన్నారు. సంస్థలు సమన్వయంతో పని చేసినప్పుడే బాధితులకు సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. జస్టిస్ మౌషుమీ భట్టాచార్య కొత్త చట్టాల అమలులో డిజి టల్ లిటరసీ అత్యంత అవసరమని, డిజిటల్ ఎలాట్‌ఫామ్స్‌లో తప్పులు, డూప్లికేట్ డేటా ఎంట్రీ వల్ల కేసుల్లో జాప్యం జరుగుతోందని సూచించారు. కొత్త క్రిమినల్ చట్టాల డిజిటలైజ్డ్ అమ లుపై తెలంగాణ స్టేట్ జ్యుడీషియల్ అకాడమీ, తెలంగాణ పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమగ్ర సమన్వయ సదస్సు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,200 మంది న్యాయ, పోలీస్, ప్రాసిక్యూషన్, జైళ్లు, ఫోరెన్సిక్, వైద్య శాఖల అధికారులు హైబ్రిడ్ విధానంలో సదస్సుకు హాజర య్యారు. డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. 'కొత్త క్రిమినల్ చట్టాలు కేవలం పాత చట్టాల స్థానం లో వచ్చినవి మాత్రమే కాదు. సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్, డిజిటల్ ఎవిడెన్స్, ఎలక్ట్రానిక్ రికార్డులు, టైమ్ బౌండ్ ప్రొసీజర్స్‌కు ప్రాధాన్యం ఇస్తాయి' అని అన్నారు. డిజిటల్ ఎవిడెన్స్, డిజిటల్ కేస్ మేనేజ్‌మెంట్, నుంచి చార్జ్‌షీట్ వరకు ఆన్‌లైన్ పక్రియలపై సదస్సులో ప్రజెంటేషన్లు ఇచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు సాక్ష్యాలు, ఫోరెన్సిక్ మెడికల్ ఇంటర్‌ఫేస్‌లపై అవగాహన కల్పిం చారు. పోలీస్, ప్రాసిక్యూషన్, జైళ్ల శాఖల మధ్య సమాచార మార్పిడి మరింత వేగవంతం కావాలని డీజీపీ సూచించారు. కొత్త చట్టాల అమలుపై నెలవారీ సమీక్షా వ్యవస్థ ఏర్పాటు చేయడంతో పాటు హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

# సంపాదకీయం

# ధరల పెరుగుదలను కంట్రోల్ చేసేదెవరు?

దేశంలో నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయి. ధరలతో సామాన్యులు అల్లాడి పోతున్నారు. అయినా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ధరల కట్టడికి కనీస చర్యలు తీసుకోవడం లేదు. ఈ వ్యవహారం తమ పరిధిలోలేదన్నరీతిలో ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. సొంత ఎజెండాలను ముందుకేసుకుని నడుస్తున్నాయి. ప్రజలు ఏమయితేనేమి అన్న భావనలో పాలకుల తీరు ఉంది. ఎన్నికలప్పుడు మేనేజ్ చేయడం నేర్చుకున్నవారు ఆ తరవాత ప్రజలను పట్టించుకోవడం లేదు. ఎదుటి పార్టీలను బురిడీ కొట్టించడం, నానాయాగీ చేయడం తప్ప పాలన కట్టుతప్పి పోతోంది. ప్రధానంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఫైన్ రైస్ కిలో బియ్యం ధర 80 రూపాయలకు చేరింది. ఈ ధరలు మరింత పెరుగుతాయని, వందకు చేరుకుంటుందని అంటున్నారు. ఎల్‌నినోతో ఉత్పత్తి తగ్గిందన్న సాకుతో ధరలు పెంచేశారు. అలాగే ఉప్పులు పప్పులు, నూనెల ధరలు సైతం విపరీతంగా పెరిగాయి. మందుల ధరలు కూడా గుట్టుచప్పుడు కాకుండా పెంచేస్తున్నారు. ఇవన్నీ ఎవరి పరిధిలో ఉందో ప్రజలకు తెలియడం లేదు. ఇక కూరగాయల ధరలు కూడా 60 నుంచి వంద వరకు పలుకుతున్నాయి. అయితే ఎపిలో సబ్సిడీ బియ్యం పథకం ప్రారంభించారు. ఇది పెద్దగా ప్రజామోదం పొందలేదు. పాలకులు సొంత ఎజెండాతో, పార్టీ పరంగా విమర్శలు, ప్రతి విమర్శలతో బిజీగా ఉన్నారు. ఎపిలో అప్పుడే ఎన్నికలు వచ్చాయా అన్న రీతిలో వైకాపా, టిడిపి కూటమి పరస్పర విమర్శలు చేసుకుంటున్నాయి. అసెంబ్లీ నడుస్తున్నా అందులో ధరలపై ఎజెండా లేదు. తెలంగాణలో 22ఎ వ్యవహారం ముదిరింది. ప్రజలను రోడ్డుకీడ్చిన రేవంత్ సర్కార్ వారి నుంచి భూములను లాక్కునే ప్రయత్నంలో ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. మంత్రులంతా వసూళ్లలో పడ్డారని, 30 శాతం కమిషన్ ప్రభుత్వం అని విపక్ష బిఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. బిఆర్ఎస్‌ను విమర్శించడంలో కాంగ్రెస్ బిజీగా ఉంది. ఇక బిజెపి వందేమాతరం, డీలిమిటేషన్, కొత్త కార్యవర్గం కూర్పుతో బిజీగా ఉంది. కాంగ్రెస్ పార్టీ బిజెపిని విమర్శించడం, యువతకు క్షమాపణలు చెప్పండి అన్న పనిలో పడింది. మొత్తంగా దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలన్నీ సొంద ఎజెండాతో నడుస్తున్నాయి. అందువల్ల ధరల దాడి వాటికి పట్టడం లేదు. బిజెపి అయితే కేంద్రంలో అధికారంలో ఉన్నా ఈ వ్యవహారాలను చూడడం లేదు. పార్టీలో కొత్త కార్యవర్గం, రానున్న పలు రాష్ట్రాల ఎన్నికలతో తలమునకలుగా ఉంది. తాజాగా నియమించిన నితిన్ నబీన్ టీమ్‌లో మళ్లీ రామ్ మాధవ్‌కు చోటు కల్పించారు.దాదాపు ఆరు సంవత్సరాలుగా బీజేపీకి దూరంగా ఉన్న సిద్దాంతకర్త రామ్ మాధవ్‌కు ఉపాధ్యక్షుడిగా స్థానం కల్పించగా,14 మంది ఉపాధ్యక్షుల్లో 11 మంది, 18 మంది ప్రధాన కార్యదర్శుల్లో 11 మందికి 'సంఘ్' వాసనలు ఉన్నాయని అంటున్నారు. ఎలాంటి సమాచారాన్ని అయినా సత్వరం ప్రచారం చేయగల, ప్రత్యర్థులపై శక్తి సామర్థ్యాలున్న ఐటీ సెల్ ఇన్‌ఛార్జి అమిత్ మాలవీయను 11సంవత్సరాల తర్వాత ఆ పదవి నుంచి తొలగించడం, దుందుడుకు భాషను ప్రయోగించే తేజస్వి సూర్యలాంటి వారిని తప్పించడం వంటివి జరిగాయి. ఒకప్పుడు వెంకయ్య, సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ, అనంతకుమార్ తదితర దిగ్గజ నేతలతో అలరారిన పార్టీ ఇప్పుడు పేలవంగా తయార వుతోంది. నితీన్ నబీ అధ్యక్షుడు అయ్యాక పార్టీ పెద్దగా ప్రభావశీలంగా కనిపించడం లేదు. గడచిన 12 సంవత్సరాల్లో సాధించిన విజయాలు చెప్పుకోవడానికి ఎప్పుడూ మోడీ ముందుంటారు. అయితే అందులో ధరలు తగ్గించగలిగామని ఎప్పుడూ చెప్పలేదు.

ధరలపై సమీక్షకు పెద్దగా సమయం కేటాయించ లేదు. తాజాగా ఇప్పుడు దిమాగీ నక్సల్స్ మాటతో మళ్లీ కొత్త చర్చ లేపారు. అయితే మోదీ ఆ పదానికి నిర్వచనం ఇవ్వలేదు. 12 ఏళ్లు నిరాఘాటంగా పాలించిన అనుభవంతో దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పెద్దగా చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. కేవలం ఎన్నికలు, గెలుపు అన్న ధోరణిలో పాలనసాగిస్తున్నారు. ఈ క్రమంలో పరిశీలిస్తే పాలక పార్టీలు ఏవీ కూడా ధరల గురించి మాట్లాడడం లేదు. 80కి కిలో బియ్యం కొనడమెలా ఆలోచించడం లేదు.

జిఎస్టీ వసూళ్లు పెరుగుతున్నాయా లేదా అన్నది చూసుకుంటూ మురిసిపోతున్నారు. ప్రజల విషయంలో ఇప్పటికైనా ఆలోచన చేయాలి. ధరల పెరుగుదలను అరికట్టడమెలా అన్నదానిపై దృష్టి సారించాలి. లేకుంటే వ్యాపారుల ఇష్టారాజ్యంగా మార్కెట్ మారిపోవడం ఖాయం.



## అసెంబ్లీలో చర్చకు రాకుండా పలాయనం

### మాజీ సెం జగన్‌పై లోకేశ్ విమర్శలు

అమరావతి,ఆగస్ట్20 : ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించే పరీక్షల వ్యవస్థపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు అవగాహన లేదని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి లోకేశ్ గురువారం కౌం టర్ ఇచ్చారు. ఏపీపీఎస్సీ, డీఎస్సీ రెండూ ఒకటే అనుకుం టు న్నారా? అంటూ వైసీపీ అధినేతపై మండిపడ్డారు. ఈ రెంటి గురంచి జగన్‌కు తెలియదంటూ వ్యంగ్యంగా అన్నారు. ఈ రెండు పరీక్షలను ఒకే గాటిన కట్టడం, ఒకటే అనుకోవడం జగన్ అవగాహన స్థాయిని తెలియజేస్తుంటూ ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించ లేదని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు డీఎస్సీ నిర్వహించ లేక పోయారు.. ప్రస్తుతం అసెంబ్లీలో చర్చకు రాకుండా పారిపోతు న్నారంటూ జగన్‌కు చురకలంటించారు పరీక్షల వ్యవస్థపై అవగా హన లేని వ్యక్తి ఇప్పుడు ప్రశ్నలు లేవనెత్తుతున్నారంటూ జగన్‌పై మంత్రి లోకేశ్ నిప్పులు చెరిగారు. బీఎస్సీ, ఏపీపీఎస్సీ మధ్య తేడా తెలియని వైఎస్ జగన్‌కు పరీక్షలపై మాట్లాడే అర్హత ఉందా? అంటూ ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు మంత్రి లోకేశ్ తన ఎక్స్ ఖాతా వేదికగా జగన్‌కు కౌంటర్ ఇచ్చారు.

## పాకిస్థాన్‌లో దారుణ ఘటన

### యూట్యూబర్ ను కాల్చి చంపిన దుండుగులు

లాహోర్,ఆగస్ట్20 :పాకిస్థాన్‌కు చెందిన ప్రముఖ టిక్‌టాకర్, యూట్యూబర్ షమ్సా బీబీ దారుణ హత్యకు గురయ్యారు. 28 ఏళ్ల ఈ యువతికి టిక్‌టాక్‌లో 1.3 మిలియన్లకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఆగస్టు 14న టాక్సిలా నగరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. షమ్సా తన సోదరుడు, సోదరితో కలిసి కారులో వెళ్తుండగా గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి కాల్పులు జరిపారు. మృతురాలి తండ్రి ఫజల్ సాహిబ్‌జాదా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. కాశిఫ్ అనే వ్యక్తి షమ్సాకు ఫోన్ చేసి ఇంటి నుంచి బయటకు రావాలని చెప్పాడు. దీంతో ఆమె తన చెల్లి, తమ్ముడితో కలిసి కారులో బయటకు వచ్చారు. కాసేపటికే ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి షమ్సా ప్రయాణిస్తున్న కారును అడ్డగించారు. ఆ వెంటనే తుపాకీతో కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో షమ్సా బీబీ మెడలోకి బు÷–లలెట్ దూసుకెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఇదే ప్రమాదంలో షమ్సా బీబీ సోదరి అసీమా కూడా తీవ్రంగా గాయపడింది. ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. ఘటనపై మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులు ఇంకా పరారీలో ఉన్నారు. అయితే నిందితులకు షమ్సాబీబీకి సంబంధించిన సమాచారం అందించినట్లు అనుమానిస్తున్న ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలుస్తోంది. హత్యపై రావల్పిండి పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారు. షమ్సా బీబీ హత్యకు ఆమె నిర్వహిస్తున్న సోషల్ మీడియా కార్యకలాపాలు కారణం కాదని, ఆర్థిక వివాదమే కారణమై ఉండొచ్చని ఆమె కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. కౌసర్, జావేద్ అలియాస్ షాహీన్‌తో షమ్సాకు ఆర్థిక లావాదేవీలు ఉన్నాయని తండ్రి పోలీసులకు తెలిపారు. 2026 మార్చిలో టిక్‌టాక్ క్రియేటర్ సనా జావేద్ అనే యువతి కూడా ఇస్లామాబాద్‌లో ఇదే తరహాలో హత్యకు గురయ్యారు.

## భారీగా పెరిగిన బంగారం ధరలు

న్యూఢిల్లీ, ఆగస్టు 20 : అమెరికా ట్రెజరీ బాండ్ దిగుబడులు తగ్గడం, డాలర్ బలహీనపడటం వంటి కారణాలతో దేశీయంగా బంగారం ధరలు భారీ పెరుగుదల నమోదు చేశాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై మార్కెట్ అంచనాలు కూడా బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి. మరోవైపు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,59,270గా ఉంది. నిన్నటితో పోల్చుకుంటే రూ.4300 మేర పెరిగింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,46,000గా ఉంది. నిన్నటితో పోల్చుకుంటే రూ.3950 మేర పెరిగింది. మరోవైపు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కిలోకు రూ.10 వేల మేర పెరుగుదల నమోదు చేశాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2.6 లక్షలుగా ఉంది.



# సమస్యల పరిష్కారమే అసలైన సమాఖ్యవాదం

- దక్షిణాది అభివృద్ధి చెందితేనే.. దేశాభివృద్ధి పరుగులు
- కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు చేయూత
- పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



మహాబలిపురం,ఆగస్ట్20 : కేంద్ర,రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించడంతో పాటు తీసుకున్న నిర్ణయాలను వేగంగా అమలు చేయడమే సహకార సమాఖ్యవాద స్ఫూర్తి అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. భిన్నమైన ప్రయోజనాలు ఎదురైనప్పుడు కూడా న్యాయబద్ధమైన పరిష్కారాన్ని కనుగొనగలగడమే సమాఖ్య వ్యవస్థకు అసలైన పరీక్ష అని ఆయన పేర్కొన్నారు. మహాబలిపురంలో జరిగిన 31వ దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశంలో ఆయన తెలంగాణ వైఖరిని స్పష్టంగా వెల్లడించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కర్నాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కేరళం ముఖ్యమంత్రి వీడీ సతీషన్, తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ ఇతర కీలక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహాబలిపురంలోని చారిత్రక కట్టడాలను ప్రస్తావించారు. బలమైన నిర్మాణానికి ప్రతి భాగం ఒకేలా ఉండాల్సిన అవసరం లేదని, ప్రతి భాగం తన వంతు భారాన్ని మోయాల్సి ఉంటుందని అన్నారు. భారత సమాఖ్య వ్యవస్థ కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని పేర్కొన్నారు. భిన్నమైన ప్రయోజనాలను న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా, సమర్థవంతంగా సమన్వయం చేయగల సంస్థలు ఉండటమే నిజమైన సమాఖ్యవాదమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు, ప్రతిభ కోసం రాష్ట్రాల మధ్య పోటీ సహజమేనని ఆయన చెప్పుకొచ్చారు. నదులు, విద్యుత్ గ్రిడ్లు, కార్మికులు, వ్యాపారాలకు రాష్ట్ర సరిహద్దులు అడ్డంకులు కావని డిప్యూటీ సీఎం చెప్పారు.సమస్యలు రాష్ట్ర సరిహద్దుల ను ప్రభుత్వ÷ళ్లై కంటే వేగంగా దాటుతాయి భట్టి చమత్కరించారు. ఈ పరస్పర ఆధారిత పరిస్థితుల నేపథ్యంలో దక్షిణ ప్రాంతీయ మండలి వంటి సంస్థల ప్రాధాన్యత మరింత పెరుగుతోందన్నారు. నిబంధనలు స్పష్టంగా ఉండడంతో పాటుగా అన్ని రాష్ట్రాలకు ఒకే నిబంధనలు వర్తించాలని తెలంగాణ కోరుకుంటోందని తెలిపారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ చాలా స్పష్టంగా ఉందని చెప్పారు. ఇప్పటికే ఏర్పాటైన చట్టపరమైన వ్యవస్థల ప్రకారం రాష్ట్రానికి దక్కాల్సిన న్యాయమైన వాటాను తెలంగాణ కచ్చితంగా కోరుకుంటోందని చెప్పారు. దిగువ రాష్ట్రాల హక్కులకు భంగం కలిగించే ఏకపక్ష చర్యలను అడ్డుకోవాలని, కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోని అన్ని రాష్ట్రాలకు ఒకే సూత్రాలను వర్తింపజేయాలని ఆయన చెప్పారు. తెలంగాణ,ఆంధప్రదేశ్ మధ్య కృష్ణా జలాల కేటాయింపు అంశం ప్రస్తుతం కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్?ఎఎ పరిధిలో ఉందని ఆయన గుర్తు చేశారు. చట్టపరమైన పక్రియ ద్వారా త్వరగా సమస్యకు పరిష్కారం కనుగొనాలని ఆయన చెప్పారు. మిగులు జలాలపై దిగువ రాష్ట్రంగా తెలంగాణకు ఉన్న హక్కులను దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ మండలి సమావేశంలో భట్టి విక్రమార్క మరోసారి స్పష్టంగా చెప్పారు. పాలమూరు?రంగారెడ్డి, నక్కలగండి ఎత్తిపోతల పథకాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించాలని చెప్పారు. కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ చర్యలు కొనసాగుతున్నాయని, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత?చేవెళ్ల ప్రాజెక్టును పునరుద్ధరించే చర్యలు కూడా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. పాలమూరు?రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో మిగిలిన పనులను పూర్తి చేసి ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి కేంద్రం సహకరించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 అమల్లోకి వచ్చి 12 ఏళ్లు గడిచినా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అనేక అంశాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా ఈ సమస్యలకు తుది పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. పరిష్కారం అంటే అంతులేని ఉత్తర ప్రత్యుత్తరాలు కొనసాగించడం కాదని, ప్రతి కొన్ని సంవత్సరాలకు కొత్త అర్థాలు, వివరణలు ఇవ్వడం కూడా కాదని ఆయన వ్యాఖ్యానించారు. పెండింగ్ అంశాలు ఇకపై తుది నిర్ణయాలు, సమర్థవంతమైన అమలు దిశగా సాగాలని తెలంగాణ కోరుకుంటోందని అన్నారు. షెడ్యూల్ లోని ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్ల విభజనకు సంబంధించి 23 సంస్థలపై తెలంగాణ తన అభిప్రాయాలను ఇప్పటికే కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు సమర్పించిందని తెలిపారు. ఆంధప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం?2014కు సంబంధించి సమస్యల పరిష్కారానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపింది. సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలని కోరుకుంటున్నప్పటికీ, అది తప్పనిసరిగా చట్టపరమైన వ్యవస్థ పరిధిలోనే ఉండాలని స్పష్టంగా చెప్పారు. షెడ్యూల్?చీ సంస్థలకు సంబంధించిన ఆస్తుల విభజనను ఆంధప్రదేశ్ కోరుతోందని, అయితే పునర్వ్యవస్థీకరణ చట్టంలో అందుకు స్పష్టమైన ఆధారం లేవని ఆయన చెప్పారు. సెక్షన్ 75 కింద సౌకర్యాల కొనసాగింపునకు సంబంధించిన అంశాలు మినహా ఎలాంటి ఆస్తుల విభజనకు చట్టపరమైన మద్దతు లేదని తెలిపారు. ఈ అంశం ఆంధప్రదేశ్ హైకోర్టు పరిధిలో కూడా పెండింగ్‌లో ఉన్నందున, చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా న్యాయపరమైన పక్రియ ద్వారానే పరిష్కారం కనుగొనాలని కోరారు. నీటి భద్రత, ఇంధన భద్రత, వాతావరణ మార్పులు, పట్టణీకరణ, రవాణా?లాజిస్టిక్స్, ఆర్థిక పోటీతత్వం వంటి అంశాలు రాబోయే రోజుల్లో దక్షిణాది రాష్ట్రాలకు కీలక సవాళ్లుగా మారనున్నాయని అన్నారు. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు రాష్ట్రాలు పోటీ పడుతూనే పరస్పరం సహకరించుకోవాల్సి ఉంటుందని చెప్పారు. దక్షిణ భారతదేశం కలిసి అభివృద్ధి చెందితే, భారతదేశం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. తదుపరి 32వ దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. దక్షిణాది రాష్ట్రాల మధ్య సమస్యలకు చర్చల ద్వారా శాశ్వత పరిష్కారాలు కనుగొనాలని ఆకాంక్షించారు. ట్రిబ్యునల్ లేకుండా, కమిటీ లేకుండా, బహుశా మరోసారి ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా లేకుండా సమస్యలు పరిష్కారం కావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశానికి హాజరయ్యే అన్ని రాష్ట్రాలకు తెలంగాణ ఆత్మీయ ఆతిథ్యం అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

## మహిళ కడుపులో గ్లౌజ్‌లు, పేపర్ వైప్స్

### ప్రసవం కోసం వెళ్లిన సమయంలో నిర్లక్ష్యంగా సర్జరీ

ముంబై,ఆగస్ట్20 :ప్రసవం కోసం ఆస్పత్రికి వెళ్లిన 19 ఏళ్ల మహిళకు డాక్టర్ల నిర్లక్ష్యం శాపంగా మారింది. ఆపరేషన్ చేసిన తర్వాత ఆమె కడుపులోనే గ్లౌజ్‌లు, పేపర్ వైప్స్ వదిలేసి కుట్టేశారు. ఈ ఘటన మహారాష్ట్రలో కలకలం రేపింది. తీవ్ర కడుపునొప్పి, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మహిళ పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉంది. ఈ ఘటనపై ఆరోగ్యశాఖ విచారణకు ఆదేశించింది. వద్వాణి గ్రామానికి చెందిన సంధ్య ఆగస్టు 1న ప్రసవం కోసం బీడ్ జిల్లా ఆస్పత్రిలో చేరారు. అదే రోజు సాయంత్రం ఆమెకు ఆపరేషన్ చేశారు. నాలుగు రోజుల తర్వాత ఆమెను ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. అయితే ఇంటికి వెళ్లిన కొద్దిరోజులకే ఆమెకు తీవ్రమైన కడుపునొప్పి, ఇతర ఆరోగ్య సమస్యలు ప్రారంభమయ్యాయి. మహిళ ఆరోగ్యం క్రమంగా క్షీణించడంతో కుటుంబ సభ్యులు ఆమెను ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ నిర్వహించిన స్కానింగ్‌లో ఆమె కడుపులో ఏవో వస్తువులు ఉన్నట్లు గుర్తించారు. రిస్థితి విషమంగా ఉండటంతో ఆమెను పుణెలోని సాసూన్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు మరోసారి శస్త్రచికిత్స నిర్వహించి, ఆమె కడుపులో ఉన్న గ్లౌజులు, పేపర్ వైప్స్ ఉన్నట్లు గుర్తించి వాటిని తొలగించారు. తన భార్య పరిస్థితికి మొదటి ఆపరేషన్‌లో జరిగిన నిర్లక్ష్యమే కారణమని సంధ్య భర్త సూరజ్ గైక్వాడ్ ఆరోపించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేశారు.

## వందేమాతరంపై రాజకీయ వివాదం

### కాంగ్రెస్ తీరును ఎండగట్టిన బిజెపి

### కొత్త ముస్లింలీగ్ పార్టీ అంటూ నితిని నబీన్ విమర్శలు

న్యూఢిల్లీ,ఆగస్ట్20 : జాతీయ గేయం 'వందే మాతరం' విషయంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య రాజకీయ వివాదం మరింత ముదిరింది. పార్టీ కార్యక్రమాల్లో వందే మాతరంలోని తొలి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలన్న తమ 1937 నాటి నిర్ణయానికే కట్టుబడి ఉంటామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. మరోవైపు కాంగ్రెస్ నిర్ణయాన్ని బీజేపీ తీవ్రంగా తప్పుబట్టింది. ఈ నిర్ణయం ఆ పార్టీ దేశభక్తి, దేశం పట్ల విధేయతపై ప్రశ్నలు లేవనెత్తు తోందని ఆరోపించింది. వందేమాతరం తొలి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలని నిర్ణయించిన కాంగ్రెస్‌పై భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తీవ్ర విమర్శలు చేశారు. ఓట్ల కోసం కాంగ్రెస్ 'కొత్త ముస్లిం లీగ్'గా మారిందని ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో తీవ్రస్థాయిలో స్పందించారు. వందేమాతరాన్ని అవమానించడం దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను అవమానించడమేనని మండిపడ్డారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ బుధవారం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన తప్పుబట్టారు. 1937లో కాంగ్రెస్ తీసుకున్న తీర్మానాన్ని అనుసరించాలని సీడబ్ల్యూసీ నిర్ణయించింది. ఇకపై పార్టీ కార్యక్రమాల్లో వందేమాతరం తొలి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలని స్పష్టం చేసింది. ఆగస్టు 15న కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో వందేమాతరం పూర్తి రూపాన్ని ఆలపించే విషయంలో చోటుచేసుకున్న వివాదాన్ని నబీన్ పరోక్షంగా ప్రస్తావించారు. వందేమాతరంపై తన వైఖరిని కాంగ్రెస్ తీర్మానం రూపంలో అధికారికం చేసిందన్నారు. ఓటు బ్యాంకు కోసం దేశ ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ పదేపదే తాకట్టు పెడుతోందని ఆరోపించారు. ఇది కేవలం రాజకీయ సమర్థన కాదని, ఓటు బ్యాంకు రాజకీయాలకు నిదర్శనమని పేర్కొన్నారు. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది మాట్లాడుతూ.. వందే మాతరం విషయంలో కాంగ్రెస్ వైఖరి ఆ పార్టీ దేశభక్తి, దేశం పట్ల విధేయతపై ప్రశ్నలు లేవనెత్తుతోందని విమర్శించారు. స్వాతంత్ర్య ఉద్యమానికి తామే వారసులమని చెప్పుకునే కాంగ్రెస్ ఇప్పుడు జాతీయ గేయాన్ని పూర్తిగా గౌరవించేందుకు

# ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు.. పరీక్షలు చేయించుకోండి..

**- మహిళా సంఘాల సభ్యులకు 30 రకాల ఆరోగ్య పరీక్షలు..**

**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**



బలగం టీవీ, బోయినిపల్లి:

మహిళలు తమ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని,మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందులో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు 30 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.గురువారం బోయినిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా సంఘాల సభ్యుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. మహిళా సంఘాలు కేవలం రుణాలు అందించడం, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకే పరిమితం కాదని అన్నారు. మహిళల గుర్తింపు, సంక్షేమం, సాధికారతతో పాటు వారి ఆరోగ్య పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం క్షేమంగా ఉంటుందని, కుటుంబంలోని అన్ని బాధ్యతలను నిర్వర్తించే మహిళలు పిల్లలు, కుటుంబ అవసరాలపై శ్రద్ధ చూపుతూ తమ వ్యక్తిగత ఆరోగ్యాన్ని చాలాసార్లు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా రక్తహీనత వంటి సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స పొందాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేలా ప్రభుత్వం స్క్రీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ-ఆరోగ్యం యాప్ ద్వారా పరీక్షల ప్రక్రియ కొనసాగుతుందని, మహిళా సంఘాల సభ్యులకు 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పరీక్షల ఫలితాలను వారి మొబైల్ ఫోన్లకు మెసేజ్ ద్వారా పంపిస్తామని, రిపోర్టులను వైద్యులకు చూపించి అవసరమైన సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు.

వైద్యులు చికిత్స అవసరమని సూచించినప్పుడు వెంటనే చికిత్స ప్రారంభించాలని, ఎలాంటి ఆరోగ్య సమస్యనూ నిర్లక్ష్యం చేయవద్దని కలెక్టర్ కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

తొలి దశలో బోయినిపల్లి, వేములవాడ, వీర్నపల్లి, కోనరావుపేట, తంగళ్లపల్లి మండలాల్లో మహిళా సంఘాల సభ్యులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బోయినిపల్లిలో కార్యక్రమాన్ని ప్రారంభించామని, మిగతా నాలుగు మండలాల్లో శుక్రవారం నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయని చెప్పారు.

బోయినిపల్లి మండలంలోని 31 విలేజ్ ఆర్గనైజేషన్ల పరిధిలో 819 స్వయం సహాయక సంఘాల్లో 9,424 మంది సభ్యులు ఉన్నారని, వారందరికీ దశలవారీగా పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజూ 50 మంది మహిళా సంఘాల సభ్యులకు పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పరీక్షల సమయంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రభుత్వం సహకారం అందిస్తోందని, సమూహాలుగా ఏర్పడి వ్యాపారాలు నిర్వహించడంతో పాటు కొత్త యూనిట్లు స్థాపించేందుకు ఆసక్తి ఉన్న వారు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, వైద్యారోగ్య శాఖ అధికారిణి ఏంజెలా అల్ఫ్రెడ్, సర్పంచ్ మోహన్, మండల ప్రత్యేక అధికారి శరత్, తహసీల్దార్ షరీఫుద్దీన్, వైద్యులు, మహిళా సంఘాల సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్లను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం..

**-మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనలో రాష్ట్ర స్థాయిలో జిల్లాకు రెండవ స్థానం..**

**-జిల్లా పోలీసుల కృషికి రాష్ట్ర EAGLE టీం ప్రశంసలు..**

**-మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..**



బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా జూన్ 22 నుండి 26 వరకు నిర్వహించిన మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా ఉండేలా పాఠశాలలు, కళాశాలలు, యువత, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించినందుకు రాష్ట్ర EAGLE ఫోర్స్ జిల్లాను రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానానికి ఎంపిక చేసింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ.. జిల్లాను గంజాయి, డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం సమన్వయంతో ముందుకు సాగుతుందని,మాదకద్రవ్యాల నిర్మూలన ఒక్క పోలీస్ శాఖతోనే సాధ్యం కాదని, ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులు,యువత ప్రతి ఒక్కరూ భాగస్వాములై సహకరించాలని కోరారు.ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని,మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని జిల్లా ఎస్పీ ఈసందర్భంగా పిలుపునిచ్చారు.

# అన్నదాతల ఆర్థిక అభివృద్ధికి సహకార సంఘం కృషి...



**10 మంది రైతులకు రూ.62.80 లక్షల దీర్ఘకాలిక రుణాల చెక్కుల పంపిణీ.**

**సింగిల్ విండో ఛైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి.**

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట:

రైతుల ఆర్థిక స్వావలంబనకు సహకార సంఘాలు అండగా నిలుస్తున్నాయని ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు, సింగిల్ విండో ఛైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు దీర్ఘకాలిక రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సంఘ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గుండారపు కృష్ణారెడ్డి తన చేతుల మీదుగా 10 మంది రైతులకు మొత్తం రూ.62.80 లక్షల విలువైన దీర్ఘకాలిక రుణాల చెక్కులను అందజేశారు. ఈ రుణాల ద్వారా ఎల్లారెడ్డిపేటకు చెందిన ముగ్గురు, నారాయణపూర్‌కు చెందిన ఒకరు, బొప్పాపూర్‌కు చెందిన ఇద్దరు, పదిరకు చెందిన ఒకరు, బండలింగంపల్లికి చెందిన ఇద్దరు, సింగారానికి చెందిన ఒక రైతు లబ్ధి పొందారు.

ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేసేందుకు, రైతులు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా పెద్ద ఎత్తున దీర్ఘకాలిక రుణాలను అందిస్తున్నామని తెలిపారు. రైతులు రుణాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయ అనుబంధ రంగాల్లో అభివృద్ధి సాధించాలని సూచించారు. డైరీ, గొర్రెల పెంపకం, పట్టు పురుగుల పెంపకం, కోళ్ల పెంపకం, బోరు మోటార్లు, పైప్‌లైన్లు, భూమి అభివృద్ధి, కర్షకమిత్ర, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు తదితర అవసరాలకు సహకార సంఘాల ద్వారా అందించే దీర్ఘకాలిక రుణాలను వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ వైస్ ఛైర్మన్ జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు కనకట్ల సుధాకర్, గంద్ర ప్రభాకర్ రావు, రైతులు దొమ్మటి లక్ష్మి–దేవయ్య, బందారపు భానుచందర్, బాధ రాజయ్య, ద్యాగాల లక్ష్మి, లంబ పర్వతాలు, సంఘ సెక్రటరీ అజయ్ కుమార్, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టెలికాం, ఐటీ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన రాజీవ్ గాంధీ



**-ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు..**

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట:

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ టెలికాం, ఐటీ రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు సుడిది రాజేందర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ముష్కం దత్తాద్రిగౌడ్ అన్నారు. దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దేశానికి ఆయన చేసిన సేవలను కాంగ్రెస్ నాయకులు గుర్తుచేసుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ నవభారత డిజిటల్ విప్లవానికి పునాదులు వేశారని నాయకులు పేర్కొన్నారు. కేవలం 40 ఏళ్ల వయస్సులోనే దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి, యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములను చేశారని కొనియాడారు. 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం ద్వారా యువతకు రాజకీయ ప్రక్రియలో భాగస్వామ్యం కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. అదేవిధంగా నవోదయ విద్యాలయాల ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు. టెలికాం, కంప్యూటర్, ఐటీ రంగాల్లో ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు దేశ ప్రగతికి బలమైన పునాది వేశాయని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా దేశంలో శాంతి, మత సామరస్యం, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రామ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెండే శ్రీను, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్కే సాహెబ్, రాజేశం గుప్తా, మేడిపల్లి దేవానందం, బండారి బాల్‌రెడ్డి, పందిర్ల లింగంగౌడ్, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, చెన్ని బాబు, దండు శ్రీనివాస్, నెమలిగొండ సత్తయ్య, మూర్తి వెంకటేష్, ముద్దుల పద్మారెడ్డి, గంటా బుచ్చాగౌడ్, సాయి ప్రేమ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గుండ్లపల్లె–పొత్తూరు డబుల్ రోడ్డు పనులు చేపట్టాలి..

**-పనులు ముందుకు సాగకపోతే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతా:**

**ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

బలగం టీవీ, మానకొండూరు:

నియోజకవర్గ ప్రజల చిరకాల డిమాండ్ అయిన గుండ్లపల్లె నుంచి పొత్తూరు వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని మానకొండూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. డబుల్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధుల కోసం చాలా రోజులుగా వేచి చూస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. అయితే కాంట్రాక్టర్‌కు గతంలో చెల్లించాల్సిన బకాయిలు ఉండటంతో, అవి చెల్లించకపోతే పనులు చేపట్టలేనని కాంట్రాక్టర్ చెబుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వద్ద నిధుల కొరత కారణంగా రోడ్డు పనులు ఆలస్యం అవుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలకు ఎంతో అవసరమైన ఈ రహదారి నిర్మాణాన్ని ఇకపై కూడా ఆలస్యం చేయడం సరికాదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా రోడ్డు పనులు ముందుకు సాగకపోతే ప్రజల కోసం తానే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హెచ్చరించారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.



# అనంతారం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణీ..

**పాల్గొన్న ఇల్లంతకుంట తహసీల్దార్ రాచకట్ల సురేష్**

బలగం టీవీ, ఇల్లంతకుంట

ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని రేషన్ దుకాణం వద్ద తహసీల్దార్ రాచకట్ల సురేష్, స్థానిక సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేష్ లు గ్రామ ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిపిఓ రాజు,డీలర్ గోనెపల్లి మధు,గ్రామ కార్యదర్శి మారుతి, మాజి సర్పంచ్ చల్ల నారాయణ, వార్డ్ సభ్యులు గోనెపల్లి లావణ్య వెంకటేష్, వొల్లాల నర్సయ్య, గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ప్యాక్స్ వైస్ ఛైర్మన్‌కు ఘన సన్మానం...

బలగం టీవీ, ఇల్లంతకుంట:

ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ప్యాక్స్ వైస్ ఛైర్మన్‌గా ఎన్నికైన యాస తిరుపతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు యాస తిరుపతికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్యాక్స్ వైస్ ఛైర్మన్ యాస తిరుపతి మాట్లాడుతూ.. ప్యాక్స్ ఆధ్వర్యంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జిల్లా ఉపాధ్యక్షులు ఉడుతల వెంకన్న, మండల అధ్యక్షులు అవారు బాలయ్య, మున్నూరు కాపు సర్పంచులు కముటం రాములు, నాయిని నవీన్ కుమార్, మండల కార్యవర్గ సభ్యులు, వివిధ గ్రామాల సంఘం నాయకులు, ప్రెస్ క్లబ్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం పరశురామ్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు..

బలగం టీవీ బ్యూరో హైదరాబాద్

దేశ మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ 79వ జయంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో గురువారం రోజున అత్యంత ఘనంగా జరిగాయి.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సువీన్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక తడగొండ చౌరస్తా వద్ద గల రాజీవ్ గాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సువీన్ యాదవ్ మాట్లాడుతూ.. దేశంలో సాంకేతిక విప్లవానికి, కంప్యూటర్ యుగానికి రాజీవ్ గాంధీ నాంది పలికారన్నారు. యువతకు ఓటు హక్కు కల్పించి, స్థానిక సంస్థలకు అధికారాలను బదలాయించిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. దేశ ప్రగతికి ఆయన ఎనలేని సేవలు అందించారని, వారి త్యాగాలు మరువలేనివన్నారు. పార్టీ కార్యాలయంలో నివాళులు:అనంతరం, బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి, సామూహిక నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రమణ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కూస రవీందర్, ఏఎంసీ ఛైర్మన్ ఎల్లేష్ యాదవ్,ఏఎంసీ వైస్ ఛైర్మన్ వినోద్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, తడగొండ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, విలాసాగర్ ఏనుగుల కనుకయ్య,జంగా అంజయ్య,ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రదీప్, వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మరియు పెద్ద సంఖ్యలో, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు

## రామోజీపేటలో విషాదం.. విద్యుత్ షాక్‌తో ఎల్లవ్వ మృతి



బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

రామోజీపేటలో విషాద ఘటన చోటుచేసుకుంది. విద్యుత్ షాక్‌కు గురై ఎల్లవ్వ (65) మృతి చెందారు. విద్యుత్ షాక్‌కు గురైన ఎల్లవ్వను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం తరలించే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనతో రామోజీపేటలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వరి సాగుకు రాష్ట్ర ప్రభుత్వం సూచించిన 7 సన్న రకాలు మాత్రమే పండించాలి..

**- మండల వ్యవసాయ అధికారి**

బలగం టీవీ, బోయినపల్లి:

తెలంగాణ ప్రభుత్వం వరి సాగుకు సూచించిన 7 సన్న వరి రకాలు:
బిపిటి-5204,
హెచ్ఎంటి - సోనా
జైశ్రీరామ్
కె ఎన్ ఎం-1638
కేఎన్ ఎం-7715
ఆర్ ఎన్ ఆర్-15048
డబ్ల్యూజీఎల్-44

పై 7 రకాలలో ఏ రకమైన విత్తన డీలర్ల దగ్గర కొనుగోలు చేసినట్లయితే రైతులు తమ పట్టాదారు పాస్ బుక్ ను డీలర్లకు అందచేస్తే వారు తమ లాగిన్ నుండి ఆయా రైతుల వివరాలు, కొనుగోలు చేసిన మొత్తం పరిమాణాన్ని వ్యవసాయ శాఖ పోర్టల్ లో నమోదు చేస్తారు.అలా కాకుండా పైన తెలుపబడిన 7 రకాలలో తమ సొంత విత్తనాలను కానీ, ఏదేని సీడ్ కంపెనీ వద్ద కానీ, పరిశోధన స్థానం నుండి కానీ, ఇతర రైతుల నుండి కొనుగోలు చేసిన వాటిని ఈ 2026 వానాకాలంలో వేసి సాగు చేస్తున్న రైతులు తప్పనిసరిగా సెల్ఫ్ డిక్లరేషన్ ఫామ్ ద్వారా మీ వ్యవసాయ విస్తీర్ణ అధికారి వద్ద నమోదు చేసుకోవాలి. నమోదు కోసం అవసరమైనవి:1.సెల్ఫ్ డిక్లరేషన్ ఫామ్,2. పట్టాదార్ పాస్‌బుక్ జిరాక్స్ ఈ ప్రక్రియ మొత్తం సెప్టెంబర్ 10వ తేదీ లోగా పూర్తి చేసుకోవాలని, లేనిచో అట్టి రైతులకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ వర్తింప బడదని రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల వ్యవసాయ అధికారి రైతులకు విజ్ఞప్తి చేశారు.

# వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో నమూనా ఇంకుడు గుంత నిర్మాణానికి భూమి పూజ..

**- భూగర్భ జలాల పరిరక్షణతోనే భావితరాలకు బంగారు భవిష్యత్తు..**
**- ఇంకుడు గుంతల నిర్మాణం ప్రతీ ఒక్కరి బాధ్యత..**
**- ఎల్ నినో ప్రభావంతో నీటి ఎద్దడి ప్రమాదం.. వర్షపు నీటిని పొదుపు చేయాలి..**
**- ఇంకుడు గుంతలు మన పట్టణ నీటి భద్రతకు ప్రాణాధారాలు..**
**- ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించి నీటి సంరక్షణ ఉద్యమంలో భాగస్వాములు కావాలి..**
**- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**



బలగం టీవీ, వేములవాడ:

భావితరాలకు మంచినీటి కొరత లేని బంగారు భవిష్యత్తును అందించడమే ధ్యేయంగా, వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చే ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రతీ ఒక్కరూ ఒక పవిత్రమైన బాధ్యతగా చేపట్టాలి" అని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా విరుచుకుపడుతున్న ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడి, నానాటికీ వర్షపాతం గణనీయంగా పడిపోతోంది అన్నారు. సరైన వర్షాలు లేక రాబోయే రోజుల్లో తీవ్రమైన నీటి ఎద్దడి తలెత్తే ముప్పు పొంచి ఉందన్నారు. ఈ ప్రమాదాన్ని ముందస్తుగా గ్రహించి, ప్రజల్లో చైతన్యం నింపేందుకు మున్సిపల్ కార్యాలయ ఆవరణలోనే మొట్టమొదటిసారిగా నమూనా ఇంకుడు గుంత నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వర్షం కురిసినప్పుడు ఆకాశం నుంచి పడే ప్రతీ నీటి బొట్టు మురుగు కాలువల పాలై వృథాగా కొట్టుకుపోకుండా నేరుగా నేలలోకి ఇంకిపోతేనే భూగర్భ జలమట్టాలు పెరుగుతాయి" అని వివరించారు.

"ఇంకుడు గుంతలు అనేవి కేవలం మట్టిలో తవ్వే గుంతలు మాత్రమే కావు; అవి మన పట్టణానికి నీటి భద్రతను ఇచ్చే ప్రాణాధారాలు. బావులు, బోర్లు ఎండిపోకుండా నిరంతరం జలకళతో ఉప్పొంగాలంటే ఇంకుడు గుంతల నిర్మాణం ఒక్కటే ఏకైక మార్గం. కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పురపాలక అధికారులు ప్రతీ వార్డులోనూ పర్యటించి ప్రజలకు ఇంకుడు గుంతల ప్రాముఖ్యతపై, నీటి పొదుపుపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ గృహ యజమాని తమ ఇంటి ప్రాంగణంలో తప్పనిసరిగా ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకొని, ఈ నీటి సంరక్షణ మహోద్యమంలో భాగస్వాములు కావాలి" అని చైర్మన్ కోరారు. వేములవాడ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో భూగర్భ జలాల పరిరక్షణే లక్ష్యంగా తవ్వకం చేపట్టిన ఈ ఇంకుడు గుంత నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్‌లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, కో-ఆప్షన్ ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్లు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలి:




బలగం టీవీ, సిరిసిల్ల:

పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేసే శక్తి పథకాన్ని రద్దు చేసి, జీవో నంబర్ 97ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు ర్యాలీగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి జీవో నంబర్ 97కు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా ప్రభుత్వ సాంకేతిక విద్యను ప్రైవేటీకరించే ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీకి అప్పగించవద్దని కోరారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఐటీఐ, ఏటీసీలతో కలిసి డిప్లొమా కోర్సులను అనుసంధానం చేసే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన శక్తి పథకాన్ని రద్దు చేయాలని, జీవో నంబర్ 97ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన లాటరల్ ఎంట్రీ విధానాన్ని రద్దు చేయవద్దని డిమాండ్ చేశారు.



## ఇల్లంతకుంట సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు యం. రాజు కి ఘన సన్మానం..

బలగం టీవీ, ఇల్లంతకుంట:

ఇల్లంతకుంట ముదిరాజ్ సంఘం-1 ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ యం.రాజు కి అలాగే ఇల్లంతకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంస్థ లిమిటెడ్ (PACS) డైరెక్టర్ గా నూతనంగా నియమితుడైన సందర్భంగా ఒగ్గు రమేష్ కి ముదిరాజ్ సంఘం-1 ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం-1 అధ్యక్షులు కునబోయిన దేవయ్య, ఉపాధ్యక్షులు ఎంద్ర బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి కునబోయిన రాజు, కోశాధికారి కునబోయిన బాలరాజు, సంయుక్త కార్యదర్శి రేగుల శంకర్, సంఘ సభ్యులు కునబోయిన రమేష్, రేగుల బాలయ్య, గంగురాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి డిమాండ్.. కలెక్టరేట్ ఎదుట సీపీఐ, సీపీఐ(ఎం )ధర్నా..



బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో నిర్లక్ష్య వైఖరిని వీడాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా సీపీఐ నాయకుడు కోడం రమణ, సిపిఎం నాయకులు మూషం రమేష్ లు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు. అదేవిధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను కూడా పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఆరోపించారు. నిరుద్యోగ భృతి అందించకపోవడంతో పాటు జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు.

దేశవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయడం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రభుత్వ శాఖల్లో సిబ్బంది కొరతను అధిగమించి ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వైఖరిని మార్చుకుని వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరుద్యోగుల సమస్యలపై మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సీపీఐ, సీపీఎం నాయకులు ప్రభుత్వాలను హెచ్చరించారు.



## అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తే తప్పేంటి?

**-ఆరోపణలు నిజమైతే విజిలెన్స్ విచారణతో నిరూపించాలి**

**మాజీ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి రాజు**

బలగం టీవీ, వేములవాడ:

వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి రాజు, గౌరవ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు కీలక వ్యాఖ్యలు చేశారు. తనపై, గత పాలకవర్గంపై వస్తున్న ఆరోపణలను మాధవి రాజు తీవ్రంగా ఖండించారు.

ఈ సందర్భంగా రామతీర్థపు మాధవి రాజు మాట్లాడుతూ.. అక్రమ నిర్మాణాలపై ప్రశ్నించడం తమ బాధ్యత అని ఆమె అన్నారు. గెజిట్‌లోని సర్వే నంబర్ 853లో అక్రమ అనుమతులపై తాము ఫిర్యాదు చేసిన అనంతరం, గతంలో ఇచ్చిన కొన్ని అనుమతులు రద్దు చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తమ హయాంలో ఎలాంటి అవినీతి జరిగినా దమ్ముంటే ఆధారాలతో నిరూపించాలని సవాల్ చేశారు. 2020 నుంచి 2025 వరకు కొనసాగిన గత పాలకవర్గంపై ఆరోపణలు చేస్తున్న ప్రస్తుత పాలకవర్గం వద్ద అధికారమూ, అవకాశం కూడా ఉన్నందున విజిలెన్స్ విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని మాధవి రాజు డిమాండ్ చేశారు. మూలవాగు బఫర్ జోన్‌లో, గుడి పరిసర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు జరిగాయని ఆరోపిస్తున్నప్పుడు, అవి నిజమైతే వాటిపై చర్యలు తీసుకోవడానికి ఎందుకు వెనుకాడుతున్నారని ప్రశ్నించారు.

గతంలో 24వ వార్డులో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారని, మూలవాగు బఫర్ జోన్‌లోని కొన్ని ఇళ్లకు అనుమతులు ఇప్పించారని చేస్తున్న ఆరోపణలపై కూడా ఆమె స్పందించారు. అవి అక్రమ నిర్మాణాలేనని భావిస్తే, వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గుడికి కిలోమీటర్ పరిధిలో 35 నుంచి 40 మందికి నోటీసులు ఇచ్చినప్పటికీ, వారు నిబంధనలు ఉల్లంఘించి ఉంటే తదుపరి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

చేపూరి మధుకర్ ఇంటి విషయంలో కాంగ్రెస్ నాయకుల కుట్రల కారణంగానే చర్యలు జరిగాయని మాధవి రాజు ఆరోపించారు. ఈ వ్యవహారంతో బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తూ, తమ పార్టీపై బురద చల్లే ప్రయత్నాలను మానుకోవాలని హితవు పలికారు.

తమ హయాంలో చేయని పనులకు రికార్డులు సృష్టించి బిల్లులు తీసుకున్నారనే ఆరోపణలు కూడా అవాస్తవమని ఆమె అన్నారు. అలాంటి ఆరోపణలకు ఆధారాలు ఉంటే బయటపెట్టి నిరూపించాలని సవాల్ చేశారు. ఇటీవల గెజిట్‌లోని అక్రమ నిర్మాణాల అనుమతుల రద్దు విషయంలో కూడా తేదీలపై స్పష్టత అవసరమని పేర్కొన్నారు. కమిషనర్ ఆగస్టు 12న రద్దు చేశారని, అయితే చైర్మన్ ఆగస్టు 3న రద్దు చేసినట్లు మాట్లాడటం అవగాహన రాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు.

తమ పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇచ్చామని, పట్టణంలో సుమారు రూ.110 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని మాధవి రాజు తెలిపారు. గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీ వరకు నాలుగు సార్లు వరుసగా ఎన్నికల్లో విజయం సాధించిన తమకు సుమారు 20 ఏళ్ల రాజకీయ, పాలనా అనుభవం ఉందని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతోనే తాము గెలిచామని, 9, 10వ వార్డుల ప్రజలే తమకు దేవుళ్లని అన్నారు. తనపై, గత పాలకవర్గంపై చేస్తున్న ఆరోపణలను ఆధారాలతో నిరూపించాలని మాధవి రాజు మరోసారి సవాల్ చేశారు. అవగాహన లేకుండా ఆరోపణలు చేస్తూ ప్రజల ముందు చులకన కావద్దని సూచించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు వెంగళ అనీత-శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్-లావణ్య, నాయకులు ఏనుగు తిరుపతిరెడ్డి, నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, సిరిగిరి రామచంద్రం, గూడూరి మధు, కొండ నరసయ్య, కనకయ్య, నీలం శేఖర్, కందుల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# అనంతారం బిక్కవాగుపై బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలి..

**- నెల రోజుల్లో పనులు పూర్తి చేయకపోతే సెప్టెంబర్ 21 నుంచి ఆమరణ నిరాహార దీక్ష: అక్కెం నాగరాజు**

బలగం టీవీ, ఇల్లంతకుంట:

ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామ సమీపంలోని బిక్కవాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు ఏళ్లు గడుస్తున్నా పూర్తికాకపోవడంపై అక్కెం నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో 'ఎమ్మెల్యే ఆన్ వీల్స్' కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని, అయితే ఇచ్చిన హామీని ఎమ్మెల్యే మరిచిపోయారని ఆయన విమర్శించారు.

గన్నేరువరం ప్రజలే ఓట్లు వేశారా? ఇల్లంతకుంట ప్రజలు ఓట్లు వేయలేదా? అని అక్కెం నాగరాజు ప్రశ్నించారు. గన్నేరువరం సమస్య కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని ప్రకటించిన ఎమ్మెల్యే, అనంతారం బిక్కవాగు బ్రిడ్జి కోసం కూడా దీక్ష చేపట్టాలని డిమాండ్ చేశారు.

బిక్కవాగుపై బ్రిడ్జి నిర్మాణాన్ని మరో నెల రోజుల్లోగా పూర్తి చేయాలని ఆయన కోరారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయకపోతే సెప్టెంబర్ 21 నుంచి తానే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని స్పష్టం చేశారు. బ్రిడ్జికి ఇరువైపులా ప్రమాదకర పరిస్థితులు నెలకొని ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిడ్జి నిర్మాణం కోసం అవసరమైతే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

అదేవిధంగా అనంతారం-రహీంఖాన్‌పేట రహదారి కూడా పూర్తిగా అధ్వానంగా మారిందని నాగరాజు ఆరోపించారు. రోడ్డు అధ్వాన పరిస్థితుల కారణంగా మోడల్ స్కూల్ విద్యార్థులు, రైతులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇల్లంతకుంట మండలంలోని దెబ్బతిన్న రహదారులన్నింటినీ వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్వయంగా దీక్ష చేపడితే ఫ్లెక్సీలు, దండలు, దీక్షకు అవసరమైన ఇతర సామగ్రి ఖర్చులను తానే భరిస్తానని అక్కెం నాగరాజు వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే దీక్షకు దిగకపోతే సెప్టెంబర్ 21 నుంచి తానే ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని ఆయన మరోసారి స్పష్టం చేశారు.



# ఇంగ్లండ్‌ను ముప్పతిప్పలు పెట్టి..

**నెక్ట్స్ రౌండ్‌కు భారత్ డ్రా ధమాకా!**
**గ్రూప్-డీ లీగ్ పోరు డ్రా**
**ఉత్కంఠ పోరులో 0-0తో మ్యాచ్ సమం**
**డిఫెన్స్‌లో అద్భుత ప్రదర్శన**
**10 సేవ్‌లతో ఇంగ్లండ్‌కు అడ్డుగోడలా నిలిచిన గోల్‌కీపర్ సవితా పునియా**
**ఇంగ్లండ్ అవుట్.. భారత్ క్వాలిఫై!**
**మహిళల హాకీ ప్రపంచకప్-2026**




బలగం టీవీ, హైదరాబాద్

మహిళల హాకీ ప్రపంచకప్ 2026 టోర్నీలో భారత మహిళల జట్టు అద్భుత ఘనత సాధించింది. పురుషుల టీమ్ తరహాలోనే అత్యంత కీలకమైన 'తప్పక గెలవాల్సిన/డ్రా చేసుకోవాల్సిన' లీగ్ మ్యాచ్‌లో అనూహ్య ప్రదర్శనతో మెరిసింది. గ్రూప్-డీలో భాగంగా గురువారం బలమైన ఇంగ్లండ్ జట్టుతో జరిగిన తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌ను భారత్ 0-0 తేడాతో డ్రా చేసుకుంది.

పోరు ఆద్యంతం ఇరు జట్లు హోరాహోరీగా తలపడటంతో నిర్ణీత సమయంలో ఒక్క గోల్ కూడా నమోదు కాలేదు. దీంతో చెరో పాయింట్ దక్కడంతో భారత్ మెరుగైన పాయింట్లతో తదుపరి రౌండ్‌కు అధికారికంగా అర్హత సాధించగా.. మాజీ ఛాంపియన్ ఇంగ్లండ్ టోర్నీ నుంచే నిష్క్రమించాల్సి వచ్చింది.

సవితా పునియా విశ్వరూపం.. సేవ్‌ల తుఫాన్!

ఈ ఉత్కంఠ పోరులో ఇంగ్లండ్ పూర్తి స్థాయిలో ఆధిపత్యం చెలాయించినప్పటికీ.. భారత గోల్‌కీపర్ సవితా పునియా ప్రత్యర్థి జట్టుకు కొరకరాని కొయ్యగా మారింది. ఇంగ్లండ్ స్ట్రైకర్లు సంధించిన కనీసం 10 గోల్ ప్రయత్నాలను సవిత అత్యంత ప్రతిభావంతంగా అడ్డుకొని భారత్‌కు అడ్డుగోడలా నిలిచింది.

చ్ వ్యాప్తంగా ఇంగ్లండ్‌కు ఏకంగా 12 పెనాల్టీ కార్నర్‌లు లభించగా, భారత్‌కు కేవలం 6 మాత్రమే లభించాయి. అయినప్పటికీ భారత డిఫెన్స్ విభాగం ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరించి ప్రత్యర్థికి ఒక్క అవకాశం కూడా ఇవ్వలేదు.

మొదటి సగం.. వ్యూహాత్మక ప్రతిఘటన

మ్యాచ్ ఆరంభం నుంచే ఇరు జట్ల డిఫెండర్లు తీవ్రంగా శ్రమించారు. మొదటి క్వార్టర్‌లో భారత్ బంతిని తమ ఆధీనంలో ఉంచుకొని ప్రత్యర్థి గోల్ పోస్ట్‌పై దాడులు చేసింది. ఈ క్రమంలో భారత్‌కు 3 పెనాల్టీ కార్నర్‌లు దక్కినా వాటిని గోల్స్‌గా మలచడంలో విఫలమైంది. మరోవైపు ఇంగ్లండ్‌కు దక్కిన ఒక్కగానొక్క పెనాల్టీ కార్నర్‌ను భారత డిఫెండర్లు తిప్పికొట్టారు. 13వ నిమిషంలో ఇంగ్లండ్ ప్లేయర్ హామిల్టన్ తీవ్రమైన ఫౌల్ చేయడంతో రిఫరీ ఆమెకు గ్రీన్ కార్డ్ జారీ చేసి మైదానం వెలుపలికి పంపారు.

రెండో క్వార్టర్‌లో ఇంగ్లండ్ తీవ్రంగా పుంజుకుంది. నిరంతరం భారత డిఫెన్స్‌ను పరీక్షించిన ఇంగ్లండ్‌కు వరుసగా 3 పెనాల్టీ కార్నర్‌లు వచ్చినా భారత్ చాకచక్యంగా అడ్డుకుంది. సెకండ్ క్వార్టర్ ఆఖరి నిమిషాల్లో ఇంగ్లండ్ క్రీడాకారిణి హోవర్డ్ టెస్సా తీవ్ర ఫౌల్ చేయడంతో రిఫరీ ఎల్లో కార్డ్ జారీ చేశారు.

☐ మూడో క్వార్టర్.. ఇంగ్లండ్ జోరు, భారత వీరోచిత డిఫెన్స్

మూడో క్వార్టర్ ఆరంభంలో భారత్‌కు ఒక పెనాల్టీ కార్నర్ లభించినా ఫలితం లేకపోయింది. 8వ నిమిషంలో భారత ప్లేయర్ ఢీకొట్టడంతో ఇంగ్లండ్‌కు పెనాల్టీ దక్కింది. అయితే ఆ షాట్‌ను భారత డిఫెండర్లు, గోల్‌కీపర్ సవిత మెరుపు వేగంతో అడ్డుకున్నారు. 42వ నిమిషంలో చౌదరి ఇషాకాకు గ్రీన్ కార్డ్ లభించడంతో భారత్ పదిమందితో ఆడాల్సి వచ్చింది.

ఈ అవకాశాన్ని సొమ్ము చేసుకునేందుకు ఇంగ్లండ్ వరుసగా 3 పెనాల్టీ కార్నర్‌లు సాధించినా సవిత గోడలా నిలబడి మ్యాచ్‌ను రక్షించింది. ఈ క్వార్టర్‌లో ఇంగ్లండ్‌కు ఏకంగా 5 పెనాల్టీ కార్నర్‌లు లభించినా భారత్ ఖాతా తెరవనివ్వలేదు.

☐ ఆఖరి నిమిషంలో తీవ్ర ఉత్కంఠ!

నాలుగో క్వార్టర్‌లోనూ ఇంగ్లండ్ సర్వశక్తులూ ఒడ్డి దాడి చేసింది. భారత్ 'డీ' ఏరియాలోకి దూసుకొచ్చిన ఇంగ్లండ్ ఆటగాళ్లను నిలువరించే క్రమంలో భారత్ ఫౌల్ చేయడంతో ప్రత్యర్థికి రెండు పెనాల్టీ కార్నర్‌లు లభించాయి.

ఆట ముగియడానికి సరిగ్గా ఒక్క నిమిషం ముందు ఇంగ్లండ్ ప్లేయర్ కొట్టిన అత్యంత ప్రమాదకరమైన షాట్‌ను గోల్‌కీపర్ సవితా పునియా అత్యద్భుత డైవ్‌తో అడ్డుకొని భారత ఓటమిని తప్పించింది. దీంతో మ్యాచ్ 0-0తో ముగిసి, భారత్ ముందంజ వేయగా, ఇంగ్లండ్ కథ ముగిసింది.



## సింక్‌ఫీల్డ్ కప్‌లో రన్నరప్‌గా 'ప్రజ్ఞానంద'

**సింక్‌ఫీల్డ్ కప్ చెస్ టోర్నీ-2026: ఉత్కంఠ పోరు • టైబ్రేకర్ అర్మగెడాన్ గేమ్‌లో వెస్లీ సో చేతిలో తీవ్ర పోరాటం • చివరి క్షణంలో చేజారిన విజయం • రెండో స్థానంతో టోర్నీని ముగించిన భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద!**

బలగం టీవీ, హైదరాబాద్

ప్రతిష్టాత్మక సింక్‌ఫీల్డ్ కప్ చెస్ టోర్నమెంట్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద రన్నరప్‌గా నిలిచాడు. గురువారం అమెరికాకు చెందిన బలమైన క్రీడాకారుడు వెస్లీ సోతో జరిగిన ఉత్కంఠభరిత అర్మగెడాన్ టైబ్రేక్ గేమ్‌లో ప్రజ్ఞానంద కొద్దిలో ఓటమి పాలయ్యాడు. దీంతో టైటిల్ విజయం తృణప్రాయంలో చేజారినా, రెండో స్థానంతో ప్రజ్ఞా అద్భుతంగా టోర్నీని ముగించాడు

అంతకుముందు జరిగిన చివరి, 9వ క్లాసికల్ రౌండ్‌లో నెదర్లాండ్స్ గ్రాండ్‌మాస్టర్ అనీష్ గిరితో జరిగిన మ్యాచ్‌ను ప్రజ్ఞానంద ఎంతో చాకచక్యంగా ఆడి డ్రాగా ముగించాడు. ఈ రౌండ్ పూర్తయ్యేసరికి టోర్నీ పాయింట్ల పట్టికలో వెస్లీ సో, ప్రజ్ఞానంద చెరో 5.5 పాయింట్లతో సమంగా నిలిచారు

☐ టైబ్రేక్ సమరం.. అర్మగెడాన్ విజయం


ఇరు ఆటగాళ్ల పాయింట్లు సమం కావడంతో విజేత ఎవరో తేల్చేందుకు నిర్వాహకులు టైబ్రేక్‌ను నిర్వహించారు. మొదటగా నిర్వహించిన రెండు ర్యాపిడ్ గేమ్స్‌లో ఇరువురు చెరో గెలుపును సొంతం చేసుకోవడంతో ఉత్కంఠ మరింత పెరిగింది.

దీంతో విజేతను నిర్ణయించేందుకు చివరగా ప్రతిష్టాత్మక 'అర్మగెడాన్' గేమ్ అనివార్యమైంది. తీవ్ర ఉత్కంఠ నడుమ సాగిన ఈ పోరులో చివరకు వెస్లీ సో పైచేయి సాధించి టైటిల్‌ను కైవసం చేసుకోగా , వీరోచితంగా పోరాడిన ప్రజ్ఞానంద రన్నరప్ ట్రోఫీతో సంతృప్తి పడాల్సి వచ్చింది

## సింధుకు షాక్.. పతక ఆశలు ఆవిరి

**ప్రపంచ చాంపియన్‌షిప్ ప్రీ క్వార్టర్స్‌లో వాంగ్ జి యి చేతిలో ఓటమి**

బలగం టీవీ, హైదరాబాద్



భారత స్టార్ షట్లర్, రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధుకు ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2026లో షాక్ తగిలింది. వరుసగా రెండ విజయాలతో ప్రీ క్వార్టర్స్‌కు చేరిన సింధు.. ప్రపంచ మూడో ర్యాంకర్ వాంగ్ జి యి (చైనా) చేతిలో 11-21, 21-15, 17-21 తేడాతో ఓటమి పాలైంది. దీంతో ఆరోసారి ప్రపంచ చాంపియన్‌షిప్‌లో పతకం సాధించాలన్న సింధు ఆశలు నెరవేరలేదు.

తొలి గేమ్‌లో 7-7తో సమంగా నిలిచిన తర్వాత వాంగ్ జి యి దూకుడుగా ఆడి 21-11తో గేమ్‌ను సొంతం చేసుకుంది. రెండో గేమ్‌లో సింధు తన అనుభవాన్ని ఉపయోగించి ఆరంభం నుంచే ఆధిపత్యం ప్రదర్శించింది. 21-15తో గెలిచి మ్యాచ్‌న సమం చేసింది.మూడో గేమ్‌లోనూ ఇద్దరి మధ్య హోరాహోరీ పోరు సాగింది. ఓ దశల సింధు 7-3తో ఆధిక్యంలో నిలిచింది. అనంతరం 16-16తో స్కోరు సమం కావడంత ఉత్కంఠ నెలకొంది. ఈ సమయంలో వాంగ్ జి యి గాయపడినా ఆటను కొనసాగించింది. చివర్లో వరుసగా నాలుగు పాయింట్లు సాధించి 21-17తో గేమ్‌తోపాటు మ్యాచ్‌ను గెలుచుకుంది.

మ్యాచ్ అనంతరం సింధు మాట్లాడుతూ.. ఓటమి నిరాశ కలిగించిందని, 17 పాయింట్ల వద్ద ఇద్దరికీ సమాన అవకాశాలు ఉన్న సమయంలో మరింత ఓపికగా ఆడాల్సిందని పేర్కొంది. తన తప్పుల నుంచి నేర్చుకుని మరింత బలంగా తిరిగి వస్తానని తెలిపింది.సింధు గతంలో ప్రపంచ చాంపియన్‌షిప్‌లో ఐదు పతకాలు సాధించింది. 2013, 2014లో కాంస్యాలు, 2017, 2018లో రజతాలు, 2019లో స్వర్ణం గెలుచుకుంది. అయితే ఈసారి ప్రీ క్వార్టర్స్‌లోనే ఆమె ప్రయాణం ముగిసింది.

ఆయుశ్ శెట్టి కూడా ఇంటిముఖం

పురుషుల సింగిల్స్‌లో భారత యువ షట్లర్ ఆయుశ్ శెట్టి కూడా ప్రీ క్వార్టర్స్‌లోనే ఓడిపోయాడు. ఇండోనేసియాకు చెందిన అల్వీ ఫర్హాన్ చేతిలో 21-19, 21-11 తేడాతో పరాజయం పాలయ్యాడు.

క్వార్టర్స్‌కు ట్రీసా-గాయత్రి

మహిళల డబుల్స్‌లో భారత్‌కు ఊరట లభించింది. ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్ జోడీ క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ప్రీ క్వార్టర్స్‌లో జపాన్‌కు చెందిన రిన్ ఇవానాగా-నకనిషి జోడీపై 21-16, 21-12తో విజయం సాధించింది. శుక్రవారం జరిగే క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ నాలుగో ర్యాంకర్ జాంగ్ షుక్సియన్-జియా యిఫాన్ (చైనా) జోడీతో తలపడనుంది.

# గాయాలతో శ్రీలంక జట్టు లంక విలవిల



**కొలంబో టెస్టుకు చండీమాల్, మెండిస్ దూరం.. స్క్వాడ్‌లోకి కొత్త ముఖాలు!**
**ఇండియా vs శ్రీలంక రెండో టెస్టు ప్రవచనం**
**సిరీస్ సమం చేయడమే లక్ష్యంగా కొలంబోలో లంక వ్యూహాలు**
**• టీమ్‌లోకి కమిల్ మిషార, సహన్ అరాచ్చిగే!**

బలగం టీవీ, హైదరాబాద్

సొంతగడ్డపై భారత జట్టు చేతిలో ఘోర పరాభవాన్ని మూటగట్టుకున్న శ్రీలంక జట్టు, ఎలాగైనా రెండో టెస్టులో గెలిచి సిరీస్‌ను సమం చేయాలనే కసితో ఉంది. అయితే, ఆగస్టు 23 నుంచి కొలంబో వేదికగా ప్రారంభం కానున్న నిర్ణయాత్మక రెండో టెస్టుకు ముందు ఆతిథ్య జట్టుకు భారీ షాక్ తగిలింది.

గాలేలో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో భారత్ చేతిలో 165 పరుగుల భారీ తేడాతో కంగుతిన్న శ్రీలంక.. కొలంబో సమరంలో ఏకంగా ఇద్దరు కీలక ఆటగాళ్లను కోల్పోవాల్సి వచ్చింది. జట్టులోని సీనియర్ బ్యాటర్లు దినేశ్ చండీమాల్, కుశాల్ మెండిస్‌లు గాయాల కారణంగా ఈ మ్యాచ్‌కు దూరమయ్యారు.

గాయాల బారిన పడ్డ చండీమాల్, మెండిస్

గాలే టెస్టు మ్యాచ్ నాలుగో రోజు ఆటలో ఫీల్డింగ్ చేస్తూ దినేశ్ చండీమాల్ తీవ్రంగా గాయపడ్డాడు. మరోవైపు స్టార్ బ్యాటర్ కుశాల్ మెండిస్ తొడ కండరాల గాయంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు వైద్య బృందం వెల్లడించింది. వీరిద్దరూ పూర్తిగా కోలుకోవడానికి సమయం పడుతుండటంతో, కొలంబో టెస్టు కోసం వీరిద్దరికి లంక క్రికెట్ మ్యానేజ్‌మెంట్ విశ్రాంతినిచ్చింది.

స్క్వాడ్‌లోకి కొత్తగా కమిల్ మిషార, సహన్!

కీలక ఆటగాళ్లు దూరం కావడంతో కొలంబో టెస్టు కోసం లంక బోర్డు జట్టులో అత్యవసరంగా ఇద్దరు ఆల్‌రౌండర్లను చేర్చింది. కమిల్ మిషారతో పాటు సహన్ అరాచ్చిగేలను స్క్వాడ్‌లోకి ఎంపిక చేసింది.

సొంతగడ్డపై ఇటీవల ముగిసిన లంక ప్రీమియర్ లీగ్ (LPL) టోర్నీలో కమిల్ మిషార అత్యుత్తమ బ్యాటింగ్ ప్రదర్శనతో మెరిసాడు. ఈ క్రమంలోనే అతనికి తుది జట్టులో (Playing XI) చోటు దక్కే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

ఓపెనర్ నిశాంక రాకపై అనుమానాలు!

చండీమాల్, మెండిస్ లభ్యత లేకపోవడమే కాకుండా, డాషింగ్ ఓపెనర్ పథుమ్ నిశాంక కూడా ఫిట్‌నెస్ సమస్యలతో కొలంబో టెస్టుకు అందుబాటులో ఉండటంపై సందేహాలు నెలకొన్నాయి. ఒకవేళ నిశాంక కూడా దూరమైతే లంక బ్యాటింగ్ ఆర్డర్ మరింత బలహీనపడే ప్రమాదముంది.

టీమిండియా 1-0 ఆధిక్యంలో కొనసాగుతున్న ఈ రెండు టెస్టుల సిరీస్‌లో, లంక కొలంబోలో అద్భుతం చేస్తే తప్ప సిరీస్ సమం కావడం కష్టం. ఆగస్టు 23 నుంచి ఈ పోరు ప్రారంభం కానుంది.

లంక జట్టులో మార్పుల వివరాలు:

అవుట్: దినేశ్ చండీమాల్ (గాయం), కుశాల్ మెండిస్ (తొడ కండరాల గాయం)

ఇన్: కమిల్ మిషార (ఆల్‌రౌండర్), సహన్ అరాచ్చిగే (ఆల్‌రౌండర్)

☐ సందేహంలో: పథుమ్ నిశాంక (ఓపెనర్)

## ఆసియా ఓపెన్‌లో ప్రణవ్ మాధవ్‌కు మూడు పతకాలు

**1000 మీటర్లలో రజతం.. 500 మీటర్లలో కాంస్యం**
**పురుషుల 5000 మీటర్ల రిలేలోనూ కాంస్య పతకం**

బలగం టీవీ, హైదరాబాద్



తెలంగాణకు చెందిన స్కేటర్ ప్రణవ్ మాధవ్ ఆసియా ఓపెన్ షార్ట్ ట్రాక్ ఐస్ స్కేటింగ్ చాంపియన్‌షిప్‌లో మూడు పతకాలతో సత్తా చాటాడు. డెహ్రాడూన్‌లో గురువారం ముగిసిన టోర్నీలో బాలుర 1000 మీటర్ల రేస్‌ను 1 నిమిషం 33.930 సెకండ్లలో పూర్తి చేసి రెండో స్థానంలో నిలిచి రజత పతకం సాధించాడు.

500 మీటర్ల విభాగంలో 44.1 సెకండ్ల టైమింగ్‌తో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని అందుకున్నాడు. అలాగే ప్రణవ్ ప్రాతినిధ్యం వహించిన భారత పురుషుల జట్టు 5000 మీటర్ల రిలేలో 7 నిమిషాల 20.994 సెకండ్లలో రేస్‌ను పూర్తి చేసి కాంస్య పతకం సాధించింది. దీంతో ప్రణవ్ ఈ టోర్నీలో రెండు వ్యక్తిగత పతకాలతోపాటు జట్టు విభాగంలో మరో పతకం సాధించాడు.



## మానవ్ సుతార్‌ను టెస్టుల కోసం కాపాడాలి

**ఐపీఎల్ కోసం సహజ బౌలింగ్ శైలిని మార్చుకోవద్దు: పుజారా**

టీమిండియా యువ స్పిన్నర్ మానవ్ సుతార్‌కు మాజీ టెస్టు స్పెషలిస్ట్ చతేశ్వర్ పుజారా కీలక సూచనలు చేశాడు. టెస్టు క్రికెట్‌లో మానవ్ సుతార్ సహజ ప్రతిభను కాపాడాలని, ఐపీఎల్ కోసం అతడి బౌలింగ్ శైలిని మార్చుకోవద్దని సూచించాడు. వీలైతే ఐపీఎల్‌కు దూరంగా ఉండి టెస్టు స్పెషలిస్ట్‌గా ఎదగడంపై దృష్టి పెట్టాలని పుజారా అభిప్రాయపడ్డాడు.

శ్రీలంకతో జరిగిన తొలి టెస్టులో మానవ్ సుతార్ అద్భుతంగా రాణించాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 10 వికెట్లు పడగొట్టి భారత్ 165 పరుగుల తేడాతో విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన ఏకైక టెస్టుతో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన సుతార్.. రెండు టెస్టుల్లోనే 17 వికెట్లు తీసుకుని జట్టు ప్రధాన స్పిన్నర్‌గా ఎదిగాడు.

సహజ బలాన్ని మార్చుకోవద్దు

పుజారా మాట్లాడుతూ.. యువ క్రికెటర్లంతా టీ20 క్రికెట్ ఆడాలని కోరుకుంటారని, అయితే మానవ్ సుతార్‌ను టెస్టు స్పెషలిస్ట్‌గా తీర్చిదిద్దడంపై టీమిండియా దృష్టి పెట్టాలని సూచించాడు. ఐపీఎల్ ఆడే అవకాశం వచ్చినా అందుకోసం తన సహజ బౌలింగ్ శైలిని మార్చుకోవద్దని స్పష్టం చేశాడు.

సుతార్ బంతికి ఫ్లైట్ ఇస్తూ, కాస్త నెమ్మదిగా బౌలింగ్ చేయడానికి ఇష్టపడతాడని, రెడ్‌బాల్ క్రికెట్‌లో అదే అతడి బలమని పుజారా పేర్కొన్నాడు. వైట్‌బాల్ క్రికెట్ కోసం వేగం పెంచడం, తక్కువ ఎత్తులో బౌలింగ్ చేయడం వంటి మార్పులు చేసుకున్నా.. టెస్టు క్రికెట్‌లో తన సహజ శైలిని మాత్రం కొనసాగించాలని సూచించాడు.

ఐపీఎల్ ఆడటంలో తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, అక్కడ కూడా సుతార్ విజయవంతమైతే మంచిదేనని పుజారా అన్నాడు. అయితే ఐపీఎల్ కోసం బంతికి ఫ్లైట్ ఇచ్చే తన సహజసిద్ధమైన నైపుణ్యాన్ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చుకోవద్దని సూచించాడు.

## సీనియారిటీకి చోటులేదు.. నేర్చుకోవడమే ముఖ్యం

**మా ఆటగాళ్లకు సిగ్గు, అహంభావం లేవు: కేఎల్ రాహుల్**


బలగం టీవీ, హైదరాబాద్

నేర్చుకునే విషయంలో టీమిండియా ఆటగాళ్లకు ఎలాంటి సిగ్గు, అహంభావం ఉండవని టెస్టు వైస్ కెప్టెన్ కేఎల్ రాహుల్ అన్నాడు. సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా ఒకరికొకరం సహకరించుకుంటూ, పరస్పరం నేర్చుకుంటామని తెలిపాడు.

శ్రీలంకతో గాలే వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత్ 165 పరుగుల తేడాతో విజయం సాధించింది. దేవదత్ పడిక్కల్ అద్భుత బ్యాటింగ్‌తో పాటు యువ స్పిన్నర్ మానవ్ సుతార్ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 10 వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. వీరి ప్రదర్శనపై కేఎల్ రాహుల్ ప్రశంసలు కురిపించాడు.

యువ ఆటగాళ్లపై గర్వంగా ఉంది

మ్యాచ్ అనంతరం మీడియాతో రాహుల్ మాట్లాడుతూ.. దేవదత్ పడిక్కల్, మానవ్ సుతార్ అద్భుత ప్రదర్శనతో భారత విజయానికి దోహదపడటం చూసి సీనియర్ ఆటగాడిగా ఎంతో గర్వపడుతున్నానని చెప్పాడు. భారత డ్రెస్సింగ్‌రూమ్‌లో స్నేహపూర్వక వాతావరణం ఉంటుందని,



ఆటగాళ్లు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయవచ్చని తెలిపాడు.

ఎన్ని మ్యాచ్‌లు ఆడామన్నదానితో సంబంధం లేకుండా సహచర ఆటగాళ్లకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నాడు. సీనియర్ ఆటగాళ్ల నుంచి జూనియర్లు, జూనియర్ల నుంచి సీనియర్లు కూడా నేర్చుకునే వాతావరణం జట్టులో ఉందన్నాడు.

సీనియారిటీ అడ్డంకి కాదు

జూనియర్ల నుంచి నేర్చుకోవాల్సిన అవసరం లేదని సీనియర్లు భావించరని, అలాగే సీనియర్లతో మాట్లాడేందుకు యువ ఆటగాళ్లు సంకోచించరని రాహుల్ తెలిపాడు. తమ జట్టులో ఆటగాళ్ల మధ్య ఎలాంటి సిగ్గు, అహంభావం ఉండవని స్పష్టం చేశాడు.

పరస్పరం అండగా నిలుస్తూ నేర్చుకోవడమే తమ జట్టు సంస్కృతి అని, నేర్చుకునే ప్రక్రియకు సీనియారిటీ ఏ మాత్రం అడ్డంకి కాదని కేఎల్ రాహుల్ పేర్కొన్నాడు.



## బీసీసీఐ అధ్యక్షుడిపై ఏజ్ ఫ్రాడ్ ఆరోపణలు

**చర్యలు తీసుకుంటారా? అంటూ కీర్తి ఆజాద్ ప్రశ్న**

బలగం టీవీ, హైదరాబాద్

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అధ్యక్షుడు మిథున్ మన్హాస్‌పై వస్తున్న వయసు మోసం ఆరోపణలపై మాజీ క్రికెటర్, 1983 ప్రపంచకప్ విజేత కీర్తి ఆజాద్ స్పందించారు. ఈ ఆరోపణలపై బీసీసీఐ చర్యలు తీసుకుంటుందా? అని ప్రశ్నించారు.

జూనియర్ స్థాయి క్రికెట్ ఎంపికల్లో అర్హత సాధించేందుకు మిథున్ మన్హాస్ వయసు వివరాల్లో అవకతవకలకు పాల్పడ్డారని జమ్మూకశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ మాజీ సంయుక్త కార్యదర్శి సుదర్శన్ మెహతా ఆరోపించారు. మాజీ డీఎస్పీ అయిన మెహతా ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కోర్టును ఆశ్రయించారు. సబ్ జూనియర్, జూనియర్ విభాగాల్లో జాతీయ టోర్నీల ఎంపికకు అర్హత సాధించేందుకు మన్హాస్ రెండు వేర్వేరు జన్మతేదీలను సమర్పించారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

సెప్టెంబర్ 3లోగా నివేదిక

ఈ ఆరోపణలపై ప్రాథమిక విచారణ చేపట్టి సెప్టెంబర్ 3లోగా నివేదిక సమర్పించాలని జమ్మూలోని స్థానిక కోర్టు పోలీసులను ఆదేశించింది. దీనికి సంబంధించిన వార్తా కథనాన్ని కీర్తి ఆజాద్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

బీసీసీఐలో, ఢిల్లీ జిల్లా క్రికెట్ సంఘంలో మిథున్ మన్హాస్ వేర్వేరు జన్మతేదీలు నమోదు చేశారని కీర్తి ఆజాద్ ఆరోపించారు. వయసు మోసం ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని బీసీసీఐ అధ్యక్షుడిగా ఎన్నుకోవడంపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. తన సొంత అధ్యక్షుడిపై బీసీసీఐ చర్యలు తీసుకుంటుందా? అని నిలదీశారు.

రెండు జన్మతేదీలపై ఆరోపణలు

మిథున్ మన్హాస్ జమ్మూకశ్మీర్‌కు చెందిన మాజీ దేశవాళీ క్రికెటర్. జమ్మూకశ్మీర్ తరఫున కెరీర్ ప్రారంభించిన ఆయన అనంతరం ఢిల్లీకి ప్రాతినిధ్యం వహించారు. క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత జమ్మూకశ్మీర్ క్రికెట్ సంఘంలో పలు బాధ్యతలు నిర్వర్తించారు.

జూనియర్ క్రికెట్ సమయంలో మన్హాస్ తన జన్మతేదీని 9-12-1977గా, ఢిల్లీ తరఫున ఆడే సమయంలో 12-10-1979గా పేర్కొన్నారని ఆరోపణలు వచ్చాయి. క్రికెట్‌లో వయసు మోసాన్ని తీవ్రమైన నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తారు. అయితే ఈ ఆరోపణలపై మిథున్ మన్హాస్ లేదా బీసీసీఐ నుంచి ఇప్పటివరకు అధికారిక స్పందన వెలువడలేదు.